# మన జనప్రగతి

తెలుగు దినపత్రిక

నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం

సంపుటి : 6 సంచిక : 135 పేజీలు : 8 వెల : రూ.2/- గురువారం 11 జూన్ 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool





## పుష్కర కాలంలో అనేక మార్పులు

# తీసుకుని వచ్చాం



- మాటలతో కాకుండా చేతలతో అభివృద్ధి చేసి చూపాం
- 12 ఏళ్లుగా కాంగ్రెస్ పాపాలను కడుక్కుంటూ వస్తున్నాం
- కాంగ్రెస్ పాలనలో వ్యవస్థల ధ్వంసం...వేలకోట్ల కుంభకోణాలు
- 2014కు ముందు..ఇప్పుడు దేశ పరిస్థితిని ప్రజలు గమనించాలి
- 'వికసిత్ భారత్ 2047' దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం
- 12 ఏళ్లు ప్రధానిగా పనిచేసే అవకాశం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు
- ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షాల భేటీలో ప్రధాని మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ,మన జన ప్రగతి జూన్ 10:** కాంగ్రెస్ హయాంలో దేశంలో అనేక సమస్యలు ఉండేవని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక మార్పులు తెచ్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక దేశ ప్రజల్లో నమ్మకం పెరిగిందన్న ఆయన.. దేశాభివృద్ధికి స్థిరమైన ప్రభుత్వం ఉండాలని ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ప్రధానిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సదస్సుకు ప్రధాని మోదీ హాజరై ప్రసంగించారు. ఎక్కువ కాలం ప్రధానిగా ఉండే అవకాశం ఇచ్చిన దేశప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయేలో ఉన్న అన్ని పార్టీలకు ఈ విజయం దక్కుతుందన్న ఆయన.. దేశ రాజకీయాల్లో నేడు చారిత్రకమైన రోజుగా అభివర్ణించారు. మిగతా2లో...

## దేశం కోసం ఏర్పడ్డదే

# ఎన్‌డిఎ

## - జాతి ప్రయోజనాలే లక్ష్యంగా పాలన

- దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింప చేసిన మోడీ
- ఎన్‌డిఏ పక్షాల భేటీలో మోడీని అభినందించిన బాబు



**న్యూఢిల్లీ,మన జన ప్రగతి జూన్ 10:** దేశాభివృద్ధి కోసం నిరంతరం తపించే వ్యక్తి.. ప్రధాని మోదీ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రధానిగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచదేశాల్లో భారత్ గౌరవాన్ని మోదీ పెంచారని చెప్పారు. రాష్ట్రాల అభివృద్ధికి కూడా కేంద్రం పూర్తిగా మద్దతిస్తోందన్నారు. ఎన్డీయే ఏర్పడింది ఎన్నికల కోసం కాదు.. దేశం కోసం. అధికారం కోసం కాదు.. జాతీయ ప్రయోజనాల కోసం. రాష్ట్రాల్లో ఎన్డీయే సాధిస్తున్న వరుస విజయాలే మా పనితీరుకు సాక్ష్యం. బిహార్, అస్సాం, పుదుచ్చేరిలో ప్రజలు మళ్లీ మాకు పట్టం కట్టారు. ఆయా రాష్ట్రాల్లో ఈ విజయాలు.. సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు. బెంగాల్.. మళ్లీ దేశానికి మార్గదర్శకంగా నిలిచే రోజు దగ్గర్లోనే ఉంది. ప్రాచీన జ్ఞానం, డిజిటల్ పాలన, ఆవిష్కరణలే భారత్‌కు అతిపెద్ద బలం. అడ్డంకులు తొలగించి, స్పష్టమైన విధానాలతో దేశాన్ని మోదీ ముందుకు తీసుకెళు_న్నారు. ప్రతి భారతీయుడి మిగతా2లో...

# జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డమీద

- అక్కడికి రావద్దంటే..మా జాగీరా అనడంలో తప్పేముంది
- ఉత్తర,దక్షిణ విభేదాలు దేశానికి ప్రమాదకరం
- మీడియాతో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



**న్యూఢిల్లీ,మన జన ప్రగతి జూన్ 10:** జనసేన పార్టీ పెట్టిందే తెలంగాణలో అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో తమ పార్టీకి లీడర్స్ ఉన్నారని.. కేడర్ ఉందని పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ వేదికగా నేషనల్ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. తెలంగాణలో లక్షన్నర మంది సభ్యత్వం

మిగతా2లో...

# ఉక్కు ఉద్యోగులతో చెలగాటమాడిన జగన్

## - విశాఖను కాపాడిన ఘనత తమదే: లోకేశ్



**అమరావతి,మన జన ప్రగతి జూన్ 10:** విశాఖ ఉక్కు కర్మాగారం విషయంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర విమర్శలు గుప్పించారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ప్రజలు పోరాడిన చరిత్రను గుర్తు చేస్తూ, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను రెండుసార్లు

మిగతా2లో...

## భద్రతా లోపాల వల్లే

# స్టీల్ ప్లాంట్ ప్రమాదం

- కార్మికులను తగ్గించడంతో పెరిగిన పనిభారం
- బాధిత కుటుంబాలకు జగన్ పరామర్శ
- ప్రభుత్వం నిర్లక్ష్యంపై మండిపాటు



**విశాఖపట్టణం,మన జన ప్రగతి జూన్ 10:** స్టీల్ ఫ్యాక్టరీలో ఇటీవల జరిగిన ప్రమాదానికి రా మెటీరియల్ లోపాలు, భద్రతా ప్రమాణాలు పాటించక పోవడమే కారణమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. బుధవారం విశాఖను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. లిక్విడ్ స్టీల్ బ్లాస్ట్ కావడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. 14 నెలల క్రితం స్టీల్ ఎలాంట్‌లో మిగతా2లో...




# స్టీల్‌ప్లాంట్ పదం పలికే అర్హత కూడా లేదు

- ఐదేళ్ల పాలనలో ఏనాడూ ప్లాంట్‌ను సందర్శించని జగన్
- ప్రమాదం జరిగితే రాజకీయాలు చేయడం సబబా
- పాయకరావు పేట అభివృద్ధికి చర్యలు తీసుకున్నామన్న అనిత

**అనకాపల్లి,మన జన ప్రగతి జూన్ 10:** స్టీల్‌ప్లాంట్ అనే పదం పలికేందుకు కూడా జగన్‌కు అర్హత లేదని అనిత అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాదంలో మిగతా2లో...

# ప్రధాని మోడీ సరికొత్త రికార్డు

- అత్యధిక కాలం ప్రధానిగా నెహ్రూ రికార్డు బ్రేక్
- మీనాక్షి వ్యవహారం ఎన్నికల సంఘం పరిధిలోనిదన్న బండి



**కరీంనగర్,మన జన ప్రగతి జూన్ 10:** భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ బ్రేక్ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం

మిగతా2లో...

# ప్రధానిగా 12 ఏళ్ల పదవీకాలం పూర్తి

## - మోడీకి అభినందనలు తెలిపిన రాష్ట్రపతి ముర్ము



2లో

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
11 - 06 - 2026

# పుష్కర కాలంలో అనేక మార్పులు తీసుకుని వచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. రూ.వేల కోట్ల కుంభకోణాలు జరిగాయి. అభివృద్ధి రేటు దారుణంగా ఉండేది. మేం వచ్చాక రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాల అభివృద్ధిపై దృష్టి పెట్టాం. ఇంటర్నెట్ వాడేవాళ్ల సంఖ్య 25 కోట్ల నుంచి వంద కోట్లకు పెంచాం. భారత్ 2014కు ముందు.. ఇప్పుడెలా ఉందో గమనించాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత పెను మార్పులను ప్రజలు బేరీజు వేసుకోవాలి. కేవలం 12 ఏళ్లలోనే ఇన్ని మార్పులు తీసుకొచ్చాం. మా పథకాలు, కార్యక్రమాలను ప్రజలు కూడా ఆమోదించారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గతంలో 370 ఆర్టికల్ అంటేనే భయపడేవారు.. మేం రద్దు చేశాం. గతంలో ఉగ్రవాదం పేరు చెబితే భయపడేవారు. మేం వచ్చాక దాడులు చేశాం. దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాం. 'వికసిత్ భారత్ 2047' దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. దేశంలో వస్తోన్న పెనుమార్పులను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోంది. పలు దేశాలు సమస్యల పరిష్కారం కోసం మన వైపు చూస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ తన వైఫల్యాలను హిందువులపై నెట్టిందని ధ్వజమెత్తారు. రూ.వేల కోట్ల కుంభకోణాలకు కాంగ్రెస్ పాల్పడిందని ఆగ్రహించారు. కాంగ్రెస్ పాలనలో వృద్ధిరేటు దారుణంగా ఉందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు కుప్పకూలాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇనుప సంకెళ్ల నుంచి దేశాన్ని రక్షించామని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. అవినీతి రహితంగా ఎన్డీఏ పాలన సాగుతోందని స్పష్టం చేశారు. ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసే అవకాశం దక్కడం తన అదృష్టమని తెలిపారు. ఇది తనకు అద్భుతమైన క్షణమని వ్యాఖ్యానించారు. తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని ప్రస్తావించారు. దేశ ప్రజలే తనకు దేవుళ్లు అని ఉద్ఘాటించారు. ఎన్డీఏలో ప్రతి పార్టీకి సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. తనను అభినందిస్తూ ఎన్డీఏ నేతలు తీర్మానం చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. అధికారాన్ని సేవగానే భావించానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. తమ హయాంలో స్థిరమైన పాలనతో అభివృద్ధి వేగవంతం అయిందని వెల్లడించారు. 2014కి ముందు దేశంలో ఎంతో అస్థిరత ఉందని తెలిపారు. 2014 తర్వాత దేశ రూపురేఖల్లో అనేక మార్పులు తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఎన్డీఏపై దేశ ప్రజల్లో నమ్మకం పెరిగిందని అన్నారు. 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని ఉద్ఘాటించారు. అన్నివర్గాల ప్రజల ఆశలకు అనుగుణంగా నడుస్తున్నామని పేర్కొన్నారు. గతంలో దశాబ్దాలపాటు జరిగే అభివృద్ధి.. ఇప్పుడు కేవలం నెలల వ్యవధిలోనే జరుగుతోందని వివరించారు.తమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు ఆదరించారని ప్రధాని మోదీ తెలిపారు. వికసిత్ భారత్‌లో అందరూ భాగస్వాముల య్యారని వెల్లడించారు. దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. కరోనా లాంటి సంక్షోభాన్ని అధిగమించామని ఉద్ఘాటించారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యానించారు. తాము లెక్కలు మాత్రమే చెప్పడం లేదని.. ఆచరణలో చేసి చూపించామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ పాలసీలు ఉంటాయని వివరించారు. ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నా.. భారత్‌లో 7.7శాతం వృద్ధి రేటు ఉందని పేర్కొన్నారు.సామాన్యులపై భారం తగ్గించేందుకు కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వృద్ధిరేటు కంటే ఎన్డీఏ హయాంలోని 12 ఏళ్లలో వృద్ధిరేటు తెలిపోయిందని అన్నారు. దేశంలో మావోలను అంతం చేశామని తెలిపారు. నేషన్ ఫస్ట్ నినాదంతో పనిచేస్తున్నామని వివరించారు. దేశ భవిష్యత్తు కోసం కఠిన నిర్ణయాలకూ కూడా వెనుకాడమని చెప్పారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. ట్రిపుల్ తలాక్ చట్టం తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఆర్టికల్ నంబర్- 370ని రద్దు చేశామని అన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపామని చెప్పుకొచ్చారు. తనకు పార్టీ కంటే.. దేశ ప్రజలే ముఖ్యమని స్పష్టం చేశారు. తమది లెక్కల ప్రభుత్వం కాదని.. ఆచరణాత్మక ప్రభుత్వమని ఉద్ఘాటించారు. దేశంలో డిజిటల్ పేమెంట్లను ప్రోత్సహించామని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రపంచమంతా ఇప్పుడు భారత్‌వైపు చూస్తోందని తెలిపారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా.. భారత్ మారడానికి మరింత వేగంగా పనిచేయాల్సిన అవసరం ఉందని వివరించారు. విదేశాలపై ఆధారపడటం తగ్గించుకోవాలని సూచించారు. మేడ్ ఇన్ ఇండియా నినాదం సాకారమవుతోందని అన్నారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నౌకలు తయారు చేస్తున్నామని తెలిపారు. అణుఇంధన ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని సూచించారు. డేటా సెంటర్ల హబ్‌గా భారత్ మారుతోందని వ్యాఖ్యానించారు.

# దేశం కోసం ఏర్పడ్డదే ఎన్‌డిఏ

(మొదటి పేజీ తరువాయి)

మనోభావాలు అర్థం చేసుకున్న నాయకుడు.. మోదీ అని చంద్రబాబు అన్నారు. ప్రధానిగా మోదీ గత 12 ఏళ్ల ప్రయాణం... భారత ఆత్మవిశ్వాసానికి ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. దేశం గర్వించేలా చేయడంతో పాటు, ప్రపంచదేశాల్లో భారతదేశ గౌరవం పెంచేలా ప్రధాని మోదీ విశేష కృషి చేశారని కొనియాడారు. దేశాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూనే రాష్ట్రాల అభ్యున్నతికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మద్దతుగా ప్రధాని నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. సాధారణంగా రాజకీయ కూటములు ఎన్నికల కోసం ఏర్పడతాయని... కానీ ఎన్డీఏ కూటమి ఎన్నికల కోసం కాదని... దేశం కోసం ఏర్పడిందని వ్యాఖ్యానించారు. అధికారం కోసం కాదని... జాతీయ లక్ష్యసాధన కోసం ఎన్డీఏ ప్రయాణం సాగుతోందని తెలిపారు. దీనికి రాష్టాల్లో్ర వరుసగా ఎన్డీఏ సాధిస్తున్న విజయాలే సాక్ష్యమని చెప్పుకొచ్చారు. బీహార్‌లో 243 స్థానాల్లో 202 స్థానాల్లో గెలుపు ఎన్డీఏపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అసోం గెలుపు మరోసారి విశ్వాసం వ్యక్తం చేసిందని.. పుదుచ్చేరి విజయం కూడా మరోసారి ఎన్డీఏకి మద్దతు తెలిపిందని ప్రస్తావించారు. ఇవి కేవలం ఎన్నికల ఫలితాలు కావని... సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని అభివర్ణించారు. ఒకప్పుడు 'ఈరోజు పశ్చిమబెంగాల్ ఆలోచిస్తే... రేపు భారత్ ఆలోచిస్తుంది' అనే పేరు ఉండేదని చెప్పుకొచ్చారు. స్వాతంత్యం÷-ర తర్వాత దశాబ్దాల పాటు పశ్చిమబెంగాల్ అభివృద్ధి ప్రధాన స్రవంతికి దూరమైందని తెలిపారు. దేశ సంస్కరణలు, అభివృద్ధి వైపు సాగితే... పశ్చిమబెంగాల్ పాత రాజకీయాల్లోనే చిక్కుకుపోయిందని అన్నారు. తాజా మార్పుతో పశ్చిమబెంగాల్ దిశ మళ్లీ అభివృద్ధి వైపు సాగనుందని వివరించారు. మారుతున్న భారత ఆకాంక్షలకు అనుగుణంగా బెంగాల్ అడుగులు వేస్తోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. బెంగాల్ మళ్లీ దేశానికి మార్గదర్శకంగా నిలిచే రోజు దగ్గరలోనే ఉందని ప్రస్తావించారు. భారతీయత పునరుజ్జీవం పొందడం గత 12 ఏళ్లలో వచ్చిన అతిపెద్ద మార్పు అని పేర్కొన్నారు. వికాస్ బీ... విరాసత్ బీ నూతన భారత నిర్మాణానికి మార్గదర్శకమని ఉద్ఘాటించారు. ప్రాచీన జ్ఞానం, డిజిటల్ పరిపాలన, ఆవిష్కరణల సమన్వయమే నూతన భారత్ బలమని తెలిపారు. 21వ శతాబ్దానికి భారత్ అందించే గొప్ప సందేశం ఇదేనని.. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తి అని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ దేశానికి ఉన్న అడ్డంకులు తొలగించి, స్పష్టమైన విధానాలతో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. వ్యవస్థను పారదర్శకంగా, అందరికీ అందుబాటులో ఉండేలా ప్రధాని తీర్చిదిద్దుతున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

# జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డమీద

(మొదటి పేజీ తరువాయి)

జనసేనకు ఉందని ప్రస్తావించారు. వాళ్లు ఉత్సాహంగా ఉన్నప్పుడు.. వారి కోసం పనిచేయొద్దా? అని ప్రశ్నించారు. కర్ణాటక, తమిళనాడులో ఉన్నవారి కోసం ఏమైనా చేయాలి కదా అని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర విభజనకు కాదని.. విభజన జరిగిన తీరుకు తాను వ్యతిరేకమని స్పష్టం చేశారు. తెలంగాణలోకి తనను రావొద్దనడం తన ప్రాథమిక హక్కుకి భంగం కలిగించినట్లేనని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఏనాడూ ఇలా మాట్లాడలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు మొదలయ్యాయని విమర్శించారు. '13 నెలలుగా నన్ను పర్సనల్‌గా టార్గెట్ చేస్తే.. తెలంగాణ మీ అయ్య జాగీరా అని అనడం తప్పా?' అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇకపోతే ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదని, అలా విభజన రేఖ గీయకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ భావన పెరిగితే దేశానికి ప్రమాదకరమని చెప్పారు. సమస్యలుంటే ఎక్కడైనా వాటిపై మాట్లాడొచ్చన్నారు. సీఎం హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడకూడదని హితవు పలికారు. విభజనవాదం దేశానికి మంచిది కాదు. 570కి పైగా సంస్థానాలను కష్టపడి విలీనం చేస్తే దేశం ఇలా ఉంది. నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు. అలా అయితే, రాహుల్ గాంధీకి దక్షిణాదితో సంబంధం లేదని చెప్పాల్సి ఉంటుంది. రాజకీయాలు మారాలని, ప్రాంతీయ వివక్ష, విధ్వంసకర ధోరణి ఉండకూడదని యువత కోరుకుంటోంది. చెప్పే మాటల్లో అర్థం, హేతుబద్ధత ఉండే నాయకులే యువతకు కావాలి. తమ సమస్యలు తెలుసుకొని, పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలని కోరుకుంటున్నా. అక్కడ పోటీ చేయాలని మా పార్టీ నేతలు కోరారు. నేనెప్పుడు, ఎక్కడికి వెళ్లాలో ఇతర వ్యక్తులు చెప్పలేరు. ఈ దేశం నాది.. ఎక్కడికైనా వెళ్లవచ్చనే ఉద్దేశంతోనే జాగీర్ అనే పదం వాడా. రాష్ట్ర విభజనకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు.. చేసిన తీరునే వ్యతిరేకించా'అని పవన్ తెలిపారు.వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఏపీకి కేంద్రం రూ.7,707.21 కోట్లు కేటాయించడంపై పవన్ కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే మూడో అత్యధిక కేటాయింపును ఏపీ దక్కించుకుంద న్నారు. ఉపాధి పనుల్లో పారదర్శకతతో పాటు సమర్థ వంతమైన నిర్వహణకు ఇది నిదర్శనంగా అభివర్ణిం చారు. కేంద్రం ఇస్తున్న నిధులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాయని, ప్రజల జీవనో పాధిని మెరుగుపరుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# భద్రతా లోపాల వల్లే స్టీల్ ప్లాంట్ ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణాలు కోల్పోయిన మాస్టర్ టెక్నీషియన్ పెంటయ్య కుటుంబానికి ఇప్పటికీ పరిహారం అందలేదని జగన్ ఆరోపించారు. పరిహారం గురించి అడిగితే ఫైలు పోయిందని సమాధానం ఇచ్చారని విమర్శించారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల జరిగిన ప్రమాదం నేపథ్యంలో జగన్‌మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించిన ఆయన, బాధిత కుటుంబాలకు తక్షణమే కోటి రూపాయల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని జగన్ గుర్తుచేశారు. ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రానికి రెండు లేఖలు కూడా రాశామని అన్నారు. ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు, కార్మికుల పక్షాన నిలిచింది వైసీపీ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. విశాఖలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా ఈ అంశంపై గట్టిగా కోరినట్లు వెల్లడించారు. స్టీల్ ప్లాంట్‌లో గత రెండేళ్లలో ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిపోయిందని జగన్ ఆరోపించారు. ఒకప్పుడు 28 వేల మంది ఉద్యోగులు ఉండగా, ప్రస్తుతం సుమారు 10,500 మందిని తొలగించారని చెప్పారు. ప్రస్తుతం కాంట్రాక్ట్, రెగ్యులర్ కార్మికులు మాత్రమే మిగిలి ఉన్నారని పేర్కొన్నారు. స్టీల్ ఎలాంట్‌కు రూ.11,440 కోట్ల ప్యాకేజీ ఇచ్చామని కూటమి ప్రభుత్వ నేతలు చెబుతున్నారని, అయితే ఆ నిధులను స్వచ్ఛంద పదవీ విరమణ (÷ఎఖా), బ్యాంకు రుణాల చెల్లింపులకే వినియోగించారని విమర్శించారు. ప్లాంట్ నిర్వహణ, భద్రతా చర్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఎల్జీ పాలిమర్స్ ప్రమాద బాధితులకు తమ ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం ఇచ్చిందని గుర్తు చేసిన జగన్, అదే తరహాలో స్టీల్ ఎ÷-లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలకు కూడా ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అలాగే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేయాలని జగన్ కోరారు. ప్రస్తుతం బాధిత కుటుంబాలు కొంత ఓపిక పట్టాలని, ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో తమ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన నెల రోజుల్లోనే కోటి రూపాయల పరిహారం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంజీ ఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం జగన్ గాజువాకలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి బయలుదేరారు.

# ఉక్కు ఉద్యోగులతో చెలగాటమాడిన జగన్

(మొదటి పేజీ తరువాయి)

కాపాడిన ఘనత తమ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని బలోపేతం చేయడానికి కృషి చేసిన తమ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు వైసీపీ తన గత వైఖరిని గుర్తు చేసుకోవాలని లోకేష్ సూచించారు. రాజధాని నిర్మాణం పేరుతో స్టీల్ ప్లాంట్ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జగన్ ప్రభుత్వ హయాంలో జరిగాయని ఆయన ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ కాలుష్యం పేరుతో కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడేందుకు అప్పటి ప్రభుత్వం ప్రయత్నించిందని వ్యాఖ్యానించారు. విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో బాధితులను పరామర్శించడం తప్పు కాదని, అయితే ఆ సందర్భాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదన్నారు. స్టీల్ ఎ÷-లాంట్ లేకుండా చేయాలని కుట్ర పన్నిన జగన్ అదే విశాఖలో కార్మికులకు క్షమాపణ చెప్పాలని మంత్రి నారా లోకేష్ డిమాండ్ చేశారు.

# స్టీల్‌ప్లాంట్ పదం పలికే అర్హత కూడా లేదు

(మొదటి పేజీ తరువాయి)

గాయపడిన కార్మికులను వైకాపా అధ్యక్షుడు జగన్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్ ఆస్పత్రికి వచ్చినా ఆయన పార్టీ కార్యకర్తలు ఏవేవో నినాదాలు చేశారని విమర్శించారు. సీఎం హోదాలో జగన్ ఎప్పుడైనా స్టీల్‌ప్లాంట్‌కు వెళ్లారా? అక్కడి కార్మికుల సమస్యల గురించి మాట్లాడారా? మృతుల కుటుంబాలకు స్టీల్‌ప్లాంట్, కేంద్రం, రాష్ట్రం పరిహారం ఇచ్చాయి. మృతుల కుటుంబాలకు రూ.కోటి కంటే ఎక్కువ పరిహారం అందుతుంది. చనిపోయిన ఒప్పంద కార్మికుల కుటుంబానికి కూడా పరిహారం, ఉద్యోగం ఇస్తున్నాం. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు రాజకీయంగా విమర్శలు సరికాదని మంత్రి అనిత అన్నారు.జగన్ మోహన్ రెడ్డి హయాంలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉపమాక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ.5.46 కోట్లు కేటాయించి, పనులు చేపట్టామని పేర్కొన్నారు.రాబోయే మూడేళ్లలో నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని అనిత వ్యాఖ్యానించారు. పాయకరావుపేట నియోజకవర్గాన్ని పర్యాటకంగా కూడా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. రెండేళ్లలో పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై హోంమంత్రి అనిత మీడియా సమావేశం నిర్వహించారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఫొటోలతో సహా వివరించారు. ÷ాయకరావుపేట నియోజకవర్గంలో రెండేళ్లలో సుమారు రూ.1,150 కోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అనిత చెప్పుకొచ్చారు.పాయకరావుపేట నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలోని పంచాయతీరాజ్‌లో 871 పనులకు గానూ, రూ.118 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. గ్రామాల అభివృద్ధి కోసం 172 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించామని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో ఆర్ అండ్ బీలో 36 పనులకు గానూ 137 కిలోమీటర్ల రోడ్డు, రూ.130 కోట్లతో అభివృద్ధి చేశామని వివరించారు. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించటం కోసం రూ. 66 కోట్లతో 244 పనులు చేపట్టామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# ప్రధానిగా 12 ఏళ్ల పదవీకాలం పూర్తి

## - మోడీకి అభినందనలు తెలిపిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూన్ 10:** ప్రధానమంత్రిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మోదీకి అభినందనలు తెలిపారు. మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకానికి ఈ మైలురాయి నిదర్శనమని కొనియాడారు. ఆయన పాలనలో దేశం అన్నిరంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం చేపట్టిన విస్తృతమైన సంక్షేమ కార్యక్రమాలు అట్టడుగు స్థాయి ప్రజలకు కూడా అభివృద్ధి ప్రయోజనాలు సమానంగా అందించేలా చేశాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పీఎం-జన్మన్, ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ లకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందని ముర్ము వెల్లడించారు. ఆదివాసీల కోసం ఏర్పాటుచేసిన పథకాలు ఇవని తెలిపారు. మోదీ స్ఫూర్తిదాయక ప్రస్థానం భావితరాల్లో భారతదేశపు బలమైన ప్రజాస్వామ్య సంప్రదాయాలపై ఆశను.. నూతన విశ్వాసాన్ని నింపుతుందని రాష్ట్రపతి కొనియాడారు. ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ దార్శనికతతో ప్రధాని దేశాన్ని మరింత ముందుకుతీసుకువెళ్తారని విశ్వాసం వ్యక్తంచేశారు.

# ప్రధాని మోడీ సరికొత్త రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందిస్తున్న రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. 'రాబోయే 2047 సంవత్సరం వరకూ నరేంద్ర మోదీయే దేశ ప్రధానిగా కొనసాగాలి. విప్లవాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్టలు శరవేగంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్‌ను 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడం ఖాయం' అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందించారు. ఆ వివాదం పూర్తిగా ఎన్నికల కమిషన్ పరిధిలోని అంశమని, చట్టప్రకారం ఈసీనే దానిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# నిర్ణీత వ్యవధిలో విద్యుత్ ప్రాజెక్టుల పూర్తి

- విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి గొట్టిపాటి



**అమరావతి,మన జన ప్రగతి జూన్ 10:** రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల నిర్మాణాలను నిర్ణీత కాల వ్యవధి లోపు పూర్తి చేయాలని ఉన్నతాధికారులను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. బుధవారం అమరావతిలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న సబ్‌స్టేషన్ల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యలు రాకుండా సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అధికారులకు సూచించారు.ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలలో సరఫరాను పునరుద్ధరించాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. విద్యుత్ అంతరాయ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులు ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూగర్భ కేబులింగ్ వ్యవస్థతో భవిష్యత్తులో అత్యవసర సర్వీసులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రముఖ దేవాలయాల్లో విద్యుత్ అంతరాయాలు తలెత్తినప్పుడు.. తక్షణ పునరుద్ధరణకు గల అవకాశాలపై ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి చర్చించారు. ఈ సమీక్షకు ట్రాన్స్ కో జేఎండీ, సీపీడీసీఎల్ సీఎండీ, డైరెక్టర్లు హాజరయ్యారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
11 - 06 - 2026

## పత్తికొండలో ప్రధాని నరేంద్రమోదీ 12ఏళ్ల విజయవంతమైన సుపపాలన సందర్భంగా పాలాభిషేకం..



**పత్తికొండ మన జన ప్రగతి జూన్ 10:–** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల విజయవంతమైన పాలన పూర్తైన సందర్భంగా పత్తికొండ మండల పరిధిలోని స్థానిక నాలుగు స్తంభాల కూడలి వద్ద ఘనంగా పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ చేతుల మీదుగా ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమం పత్తికొండ బీజేపీ మండల అధ్యక్షుడు కరణం నరేష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ వరుసగా ప్రధానమంత్రిగా ఎన్నికై అత్యధిక కాలం దేశానికి సేవలందించిన ప్రధాని నరేంద్ర మోదీ కి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ప్రధాని నెహ్రూ రికార్డును ఈరోజుతో అధిగమిస్తూ 4,399 రోజుల నిరంతర ప్రజాసేవతో నరేంద్ర మోదీ గారు దేశంలో సరికొత్త చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.అలాగే 12 ఏళ్ల ఈ ప్రగతి ప్రస్థానంలో దేశాన్ని స్వావలంబన, సాధికారత దిశగా ముందుకు నడిపిస్తూ, ప్రపంచ దేశాల ముందు భారత్‌ను అజేయ శక్తిగా నిలబెట్టిన నాయకుడిగా మోదీ నిలిచారని కొనియాడారు. దేశ అభివృద్ధి, జాతీయ గౌరవం, ప్రజా సంక్షేమం కోసం ఆయన అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు.అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు,జిల్లా అధికార ప్రతినిధి బ్రహ్మయ్య, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్వాక సభ్యులు దండి మల్లికార్జున, సీసీ రంగన్న, మండల ప్రధాన కార్యదర్శి మాలేఖరి వీరేష్, యువ మోర్చా నాయకులు బాబ్జి గౌడ్, బిజెపి జిల్లా కార్యవర్గం సభ్యులు శంకరయ్య ఆచారి, లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ భాస్కర్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు హరీష్ నాయక్ ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ రాంపల్లి రంగయ్య, యువ నాయకులు బాబ్జి గౌడ్,శంకర్ బాబు, రవీంద్ర కుమార్, మనోహర్ చౌదరి, భగవాన్ రావు, రామ్మోహన్, బృహన్ గౌడ్, సురేంద్రలు పాల్గొన్నారు.

## వేముల ఎంపీడీఓగా శారదమ్మ రాక..

- ప్రభుత్వ ఉత్తర్వులతో పదోన్నతి
- గ్రామస్థాయి సమస్యల పరిష్కారమే ప్రాధాన్యమన్న ఎంపీడీఓ శారదమ్మ



**వేముల మన జనప్రగతి జూన్ 10:–**వేముల మండల అభివృద్ధి అధికారిగా (ఎంపీడీఓ) మద్దూరి శారదమ్మ నియమితులయ్యారు.అయితే ఆమె పులివెందుల మండలంలో డిప్యూటీ మండల అభివృద్ధి అధికారిగా (డిప్యూటీ ఎంపీడీఓ) విధులు నిర్వర్తిస్తూ...ప్రభుత్వం పదోన్నతి కల్పించింది.ఈ మేరకు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం గురువారం ఉదయం వేముల ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించనున్నారు.పులివెందులలో విధులు నిర్వహించిన సమయంలో ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల అమలులో శారదమ్మ చురుకైన పాత్ర పోషించారు.గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పనులు, పారిశుద్ధ్య కార్యక్రమాల పర్యవేక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. విధి నిర్వహణలో ఆమె చూపిన ప్రతిభ, పరిపాలనా సామర్థ్యాన్ని గుర్తించిన ప్రభుత్వం ఎంపీడీఓ గా పదోన్నతి కల్పించినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి.వేముల మండలంలో అభివృద్ధి కార్యక్రమాల సమర్థ అమలు, గ్రామస్థాయి సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల నిర్వహణలో ఆమె అనుభవం ఉపయోగపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ప్రభుత్వ సేవలు మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా మద్దూరి శారదమ్మ మాట్లాడుతూ...మండల ప్రజలకు పారదర్శకమైన పరిపాలన అందించడమే తన ప్రధాన లక్ష్యమని...ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేస్తానన్నారు. గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సహకారంతో వేముల మండల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.గురువారం ఉదయం జరిగిన బాధ్యతల స్వీకార కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరై శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు.

## భారతీయ జనతా పార్టీ పత్తికొండ అసెంబ్లీలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ శిక్షణ కార్యక్రమం




**పత్తికొండ మన జనప్రగతి జూన్ 10:–** కర్నూలు జిల్లా, పత్తికొండ: బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణం నరేష్ అధ్యక్షతన రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈరోజు కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు పత్తికొండ అసెంబ్లీ పరిధిలోని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) అసెంబ్లీ ఇంచార్జ్ గోవర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితాల సవరణ కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ పరిధిలో బూత్ లెవల్ ఏజెంట్లుగా మన పార్టీ ద్వారా(BLA\T) నియమించుకొని ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితాల పరిశీలన చేపట్టాలని సూచించారు. ఓటరు జాబితాల్లో తప్పుగా నమోదైన వివరాలను సరిచేయడం, మరణించిన ఓటర్ల పేర్లను తొలగించడం, కొత్తగా అర్హత పొందిన ఓటర్ల పేర్లను నమోదు చేయించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే ప్రతి బూత్ స్థాయిలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి ఓటరు జాబితాల ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బ్రహ్మయ్య, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్వాక సభ్యులు దండి మల్లికార్జున, సీసీ రంగన్న, మండల ప్రధాన కార్యదర్శి మాలేఖరి వీరేష్, బిజెపి జిల్లా కార్యవర్గం సభ్యులు శంకరయ్య ఆచారి, లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ భాస్కర్, యువ మోర్చా జిల్లా నాయకులు బాబ్జి గౌడ్ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు హరీష్ నాయక్ ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ రాంపల్లి రంగయ్య మా దగ్గర మండల అధ్యక్షుడు శంకర్ బాబు, రవీంద్ర కుమార్, మనోహర్ చౌదరి, భగవాన్ రావు, రామ్మోహన్, బృహన్ గౌడ్, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ పాలనలో మున్సిపాలిటీలు అస్తవ్యస్తం: మంత్రి నారాయణ

**నెల్లూరు మన జనప్రగతి జూన్ 10:–** గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ విమర్శించారు. నెల్లూరులో జిల్లా మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా పట్టణాభివృద్ధి, తాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.20,000 కోట్లు ఖర్చు చేస్తున్నామని, నెల్లూరు నగరానికే రూ.1,075 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన డ్రైన్ల పూడికతీత పనులను ఈ



నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రంలో పేరుకుపోయిన లెగసీ వేస్ట్ నిర్మూలనకు చర్యలు చేపట్టామని, ఇప్పటికే 85 లక్షల టన్నుల చెత్తను బయో–మైనింగ్ ద్వారా తొలగించినట్లు వెల్లడించారు.నెల్లూరులో టిట్కో ఇళ్ల మౌలిక వసతుల పనులు జూన్ చివరినాటికి పూర్తిచేసి, జూలై లేదా ఆగస్టులో లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. నగరంలో 44 పార్కులను అభివృద్ధి చేశామని, వేలాది మొక్కలు నాటుతున్నామని పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, మంత్రి నారాయణ ప్రత్యేక చొరవతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతున్నాయని తెలిపారు. సమావేశంలో మేయర్ సుజాత అశోక్, కమిషనర్ వై.ఓ. నందన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లా పర్యటన

**ఎఎస్ఎల్‌లో భాగంగా ముందస్తు భద్రతా ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావు ఉండరాదు**

**25 వేల మందికి అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు భద్రత, ట్రాఫిక్, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**పక్కాగా బందోబస్తు నిర్వహణ జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**



**తిరుపతి మన జనప్రగతి జూన్ 10:–** ఈ నెల 12 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి సంబంధిత అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు.అందుకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులకు స్పష్టం చేశారు.బుధవారం సాయంత్రం దామినేడు వద్ద మహీంద్రా షోరూమ్ ఎదురుగా వున్న ప్రదేశంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద ముందస్తు భద్రతా శ్రేణి లైజన్ (ఎ.ఎస్.ఎల్) అధికారుల సమన్వయ సమావేశంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు,ఎస్ ఎస్ జి అదనపు ఎస్పీ వి.వి. రమణలతో కలిసి సమీక్ష నిర్వహించి ప్రముఖుల పర్యటనలో భాగంగా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో,రాష్ట్ర మంత్రులు, కూటమి ప్రభుత్వ ప్రముఖులు,ఎంపీలు, ఎమ్ ఎల్ సీలు,ఎమ్మెల్యేలు,వివిధ కార్పొరేషన్ కు చెందిన ఛైర్మన్లు,రాష్ట్ర స్థాయి అధికారులు, భారీఎత్తున ప్రజలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన నున్నా రు. ఇందుకు సంబంధించి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.మొదట ఈ సభకు 10,000 మంది హాజరవుతారని అంచనా వేసినప్పటికీ, తాజా పరిస్థితుల నేపథ్యంలో సుమారుగా 25,000 మంది పాల్గొనే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజల కోసం తగిన పార్కింగ్ స్థలాలు గుర్తించినట్లు తెలిపారు. ప్రధాన రహదారుల నుంచే పార్కింగ్ ప్రాంతాలకు మార్గదర్శక సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంఐపీ, వీవీఐపీ, వీఐపీ కేటగిరీలకు ప్రత్యేక కలర్ కోడెడ్ పాసులు జారీ చేసి, వాటికి అనుగుణంగా రూట్ మ్యాప్స్ అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. వేదిక ప్రాంతంతో పాటు భోజనశాలలు, పార్కింగ్ ప్రాంతాలు, బస్సుల నిల్వ ప్రాంతాల్లో తగిన టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ముఖ్య ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని అన్ని పార్కింగ్ ప్రాంతాల్లో సిబ్బందిని నియమించాలని డీటీసీ ని ఆదేశించారు. కార్యక్రమానికి హాజరై, వెళ్లే సమయంలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అనవసర తనిఖీలతో ఆలస్యం జరగకుండా చూడాలని పోలీస్ అధికారులను కోరారు.రేణిగుంట, చంద్రగిరి, తిరుపతి వైపుల నుంచి వచ్చే వాహనాల కోసం ప్రత్యేక మార్గాలు రూపొందించాలని, బస్సుల రాకపోకలు మరియు వీఐపీ కాన్వాయ్‌లకు ఎటువంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న 24 గ్యాలరీలలో ప్రతి గ్యాలరీకి నలుగురు సిబ్బందిని నియమించి, స్నాక్స్, తాగునీరు, మజ్జిగ పంపిణీతో పాటు క్రమశిక్షణ నిర్వహణలో సహకరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వైద్య సేవలను మరింత విస్తరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, సేఫ్ రూమ్, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌లు, అవసరమైన రక్త గ్రూపులు, మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రధాన పార్కింగ్ ప్రాంతాలు, భోజన ప్రాంతాలు మరియు వేదిక సమీపంలో కనీసం 10 వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, హీట్ స్ట్రోక్ నివారణ సామగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. ముఖ్య ప్రాంతాల్లో వైద్యులు, నర్సులు, ఏఎన్ఎంలను నియమించాలన్నారు. అగ్నిమాపక భద్రతా చర్యలను కూడా బలోపేతం చేయాలని, భోజన ప్రాంతం, పార్కింగ్ ప్రాంతాలు, ప్రధాన వేదిక వద్ద అదనపు ఫైర్ టెండర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ లైన్లకు సంబంధించిన భద్రతా పనులను తక్షణం పూర్తి చేయాలని, కార్యక్రమంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యక్రమంలో పంపిణీ చేసే ఆహార పదార్థాల నాణ్యతను ఫుడ్ సేఫ్టీ అధికారులు ముందుగానే తనిఖీ చేయాలని ఆదేశించారు. కాన్వాయ్ వాహనాలు మంచి కండీషన్‌లో ఉండేలా ముందుగానే పరిశీలించాలని తెలిపారు.అలాగే కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను బలోపేతం చేసి, సీసీ కెమెరాలు, డ్రోన్లు, ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, పోలీసు శాఖ తరఫున బందోబస్తు ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని సూచించారు. విధులు కేటాయించబడిన పోలీసులు ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కార్యక్రమానికి హాజరై, వెళ్లే ప్రజలకు ట్రాఫిక్ క్లియరెన్స్ కల్పించడంలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అనవసర తనిఖీల కారణంగా ఎటువంటి ఆలస్యం జరగకుండా సంబంధిత పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. సభా ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడం ద్వారా ట్రాఫిక్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ అధికారి వెంకట రాముడు, అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, శ్రీనివాసులు, శ్రీనివాసరావు, వెంకటరాముడు, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్‌డీఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, , డీఎస్పీలు చంద్రశేఖర్, రామకృష్ణ, నగరపాలక డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీఎఫ్ఓ రమణయ్య, డి ఆర్ డి ఎ పి డి శోభన్ బాబు, డీఎస్ఓ రాజు, డీఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి, ఆర్ అండ్ బి ఎస్ఈ,రాజా నాయక్, డి.ఎల్.డి.ఓ గంగా భవాని, ఆర్టీసి ఆర్ ఎం జగదీష్, ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్, తిరుపతి అర్బన్ తహశీల్దార్ సురేష్ బాబు, ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీసులు ఆకస్మిక దాడులు: నాటు సారా స్వాధీనం

**నందికొట్కూరు, మన జనప్రగతి జూన్ 10:**నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు నందికొట్కూరు పట్టణంలోని బ్రహ్మంగారిమఠం సమీపంలో ఎక్సైజ్ అధికారులు వాహన తనిఖీలునిర్వహించారు.తనిఖీల సందర్భంగా నందికొట్కూరు వైపు నుండి టీవీఎస్ జూపిటర్ మోటార్ సైకిల్ (రిజిస్ట్రేషన్ నంబర్: ఏపీ 40 ఈ వై 8383) పై నాటు సారాయి తీసుకువస్తున్న షికారి కృష్ణ అనే వ్యక్తి అధికారులను గమనించి, వాహనం మరియు నాటు సారాయిని అక్కడే వదిలి పారిపోయాడు.అధికారులు సుమారు 12 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. పరారైన వ్యక్తిని షికారి కృష్ణ, తండ్రి పేరు షికారి హీరాని, షికారిపేట, నందికొట్కూరు నివాసిగా గుర్తించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు భాష్యం, శ్రీనివాసులు, జఫరుల్లా, హెడ్ కానిస్టేబుల్ ఎం.కె. శేఖర్ నాయక్, కానిస్టేబుళ్లు కృపావరకుమారి,



మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా పంతం | అభివృద్ధి మా లక్ష్యం
11 - 06 - 2026

# మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో ఫ్యామిలీ యోగా

**- ఆకట్టుకున్న ఆసనాలు**





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 10:-** పట్టణంలోని స్థానిక రమనప్ప పాఠశాలలో బుధవారం ఉదయం యోగాంధ్ర - 2026 కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా ఫ్యామిలీ యోగా థీమ్‌తో కార్యక్రమాన్ని రమనప్ప పాఠశాల ప్రగణం లో ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రముఖ యోగా గురువు శివారెడ్డి పాల్గొని నిత్య జీవితంలో యోగా యొక్క విశిష్టతను,దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో హాజరైన వారందరితో కలిసి పలు రకాల యోగాసనాలు వేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,వార్డు సచివాలయ ఉద్యోగులు,మెప్మా సిబ్బంది మరియు ఆర్.పి లు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

**- హిజ్రాలకు పోలీసుల హెచ్చరిక**



**సిద్ధవటం, మన జనప్రగతి జూన్ 10:-** కడపచెన్నై జాతీయ రహదారిపై భాకరాపేట సమీపంలోని శ్రీ మందగిరి శనీశ్వర స్వామి ఆలయం వద్ద వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక పోలీసులు హిజ్రాలను హెచ్చరించారు. బుధవారం 100 డయల్‌కు ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు అందడంతో మండల ఎస్సై హారిక ఆధ్వర్యంలో హిజ్రాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. హైవేపై వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని, అత్యవసర వైద్య సేవల కోసం అంబులెన్సులు ప్రయాణిస్తుంటాయని పేర్కొంటూ వాహనాలను రోడ్డుపై నిలిపివేయవద్దని సూచించారు. స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ నాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు: గాజుల ఖాదర్ బాషా



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జూన్ 10:-** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడుఎగువ గుట్టి వీడుకు చెందిన మాజీ సర్పంచ్ టిడిపి మండల సీనియర్ నాయకుడు ప్రభాకర్ నాయుడు గుండెపోటుతో మరణించడం చాలా బాధ వేసిందని తెలుగుదేశం పార్టీకి ఎనలేని కృషి చేశారని తెలుగుదేశం పార్టీ అంటే ఆయన కుఎ నలేని ప్రాణం అని పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఎంతో క్రమశిక్షణతో గ్రామంలో కార్యకర్తలకు అండగా ఉన్నారని గాజుల ఖాదర్బాషా తెలిపారు ఆయన మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు లక్ష్మి ప్రసాద్ రెడ్డి వారి కుటుంబానికి అండగా ఉంటారని తెలిపారు

# బోయిన్‌పల్లి విద్యుత్ శాఖ 'డీఈ'గా జీ. శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ



**కూకట్ పల్లి మన జనప్రగతి జూన్ 10:-** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోయిన్‌పల్లి విద్యుత్ శాఖ ఆపరేషన్స్ డివిజన్‌లో నూతన అధ్యాయం ప్రారంభమైంది. బోయిన్‌పల్లి విద్యుత్ శాఖ ఆపరేషన్స్ డివిజనల్ ఇంజనీర్‌గా జీ. శ్రీకాంత్ అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇక్కడ డీఈగా సేవలందించిన వి. గోపాల్ రావు పదవీ విరమణ చేయడంతో ప్రస్తుతం సికింద్రాబాద్ డీపీఈ డీఈగా ఉన్న శ్రీకాంత్‌కు ఈ అదనపు బాధ్యతలను అప్పగించారు.బాధ్యతల స్వీకరణ అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో నూతన డీఈ శ్రీకాంత్ మాట్లాడారు. వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన సేవలు అందించడమే తమ తొలి ప్రాధాన్యతని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీఈ శ్రీకాంత్ కీలక సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న లోటుపాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ సరిదిద్దుతాం. డివిజన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేస్తాం. అవసరమైన చోట్ల కొత్త స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సందర్భంగా కార్యాలయానికి చేరుకున్న నూతన డీఈ శ్రీకాంత్‌కు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఏడీఈలు సతీష్, హాక్, సూర్యప్రకాష్, నాగరాజు, ఏఈలు అక్బర్, వీణ, రాణి, మౌనిక, రాములు, అఖిల్ ఇతర సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండల పశు వైద్య అధికారిగా డా. టీ.భాస్కర్



**వీరబల్లి, మన జనప్రగతి జూన్ 10 :-** వీరబల్లి మండల వైద్యశాఖ అధికారిగా డాక్టర్ బుధవారం నుండి టి భాస్కర్ పదవీ బాధ్యతలు తీసుకోవడం జరిగింది. గతంలో ఈయన చిన్నమండెం మండలం లో మండల పశు వైద్యులుగా విధులు నిర్వహించారు. ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా వీరబల్లి కి రావడం జరిగింది. ఇక్కడ పని చేస్తున్న డా. డి.గణేష్ చిన్నమండెం కు బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరులు ఆయనను కలవగా డా.భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ మండల పశు పోషకులకు మరియు రైతు సోదరులకు అన్ని వేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తామని అలాగే పశు సంవర్ధక శాఖ తరుపున అందుబాటులో ఉన్న పథకాలు రైతులు కు చేరవేసేలా మరియు ప్రస్తుతం చిటిక వ్యాధి టీకాలు అందుబాటులో ఉన్నాయని మండలంలో రైతు సేవా కేంద్రం లో పనిచేస్తున్న పశు సంవర్ధక సహాయకులు టీకాలు వేయమని దిశ నిర్దేశం చేయడం జరిగిందన్నారు.

# ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీపై నియంత్రణ చట్టం తీసుకురావాలి: డీవైఎఫ్ఐ




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 10:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల ఫీజులను నియంత్రించే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, అధిక ఫీజులు వసూలు చేస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు మేరీ కుమార్, కార్యదర్శి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రొద్దుటూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలలు సామాన్య ప్రజలకు అందనంత స్థాయిలో ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. నర్సరీ స్థాయి నుంచే వేల రూపాయల ఫీజులు వసూలు చేయడమే కాకుండా పుస్తకాలు, యూనిఫారాలు, బస్సు ఫీజులు తదితర పేర్లతో తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నారని పేర్కొన్నారు.నిబంధనల ప్రకారం పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫారాల విక్రయం నిషేధించబడినప్పటికీ, అనేక విద్యాసంస్థలు బహిరంగంగానే వాటిని విక్రయిస్తున్నాయని విమర్శించారు. అలాగే ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలు, సిబ్బంది విద్యార్హతలు తదితర సమాచారాన్ని ప్రదర్శించే బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉన్నా, చాలా చోట్ల ఆ నిబంధనలు అమలు కావడం లేదన్నారు.విద్యాశాఖ అధికారులు ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యాసంస్థలు ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు నిర్వహించడం, పుస్తకాల విక్రయాలు చేపట్టడం వంటి చర్యలను అరికట్టాలని కోరారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిబంధనలు పాటించని పాఠశాలలపై తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై దాడి: విజయజ్యోతి



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 10:-** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజాస్వామ్య ప్రక్రియను దెబ్బతీసే చర్య అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయజ్యోతి ఆరోపించారు. బుధవారం ప్రొద్దుటూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్‌లో లోపాలున్నాయంటూ తిరస్కరించడం పూర్తిగా రాజకీయ కుట్రేనని, కాంగ్రెస్‌కు రావాల్సిన రాజ్యసభ స్థానాన్ని దక్కకుండా చేయాలనే ఉద్దేశంతో బీజేపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు విఫలమవుతాయని గ్రహించిన తర్వాతే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువల పట్ల బీజేపీకి గౌరవం లేదని, ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసి ప్రజల ఓటు హక్కును నిర్వీర్యం చేయాలని చూస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంపై జరుగుతున్న ఈ దాడిని కాంగ్రెస్ పార్టీ సహించబోదని, చట్టపరంగానూ, రాజకీయంగానూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా, కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు డాక్టర్ అన్వర్, రాజుపాలెం మండల అధ్యక్షుడు రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం

**● మానవత్వం చాటుకున్న తూగుట్ల మధుసూదన్ రెడ్డి**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 10:-** పులివెందుల నియోజకవర్గ పరిధిలోని చిన్న కొండారెడ్డి కాలనీలో బుధవారం ఒక నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి తూగుట్ల మధుసూదన్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు.కాలనీకి చెందిన కృపానందం గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ,వైద్య ఖర్చుల నిమిత్తం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ నాయకులు తుగూట్ల మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు,బాధిత కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ. 10,000/- (పది వేల రూపాయలు) నగదును అందజేశారు.ఈ ఆర్థిక సహాయాన్ని తుగూట్ల మధుసూదన్ రెడ్డి తరపున టీడీపీ నాయకులు అమీర్ భాష,కళ్యాణ్ మరియు షేక్ అక్రమ్ లు కలిసి కృపానందం కుటుంబ సభ్యులకు నేరుగా అందజేసి వారికి ధైర్యం చెప్పారు.కష్టాల్లో ఉన్న తమ కుటుంబానికి మధుసూదన్ రెడ్డి స్పందించి ఆర్థిక సహాయం అందించడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైసీపీ సమరశంఖం

**● 12న పులివెందులలో భారీ నిరసన ర్యాలీ**

**● విజయవంతం చేయాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపు**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 10:-** కూటమి ప్రభుత్వ వైఫల్యాలు,ప్రజా వ్యతిరేక విధానాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమరశంఖం పూరించింది.వైఎస్సార్ సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రేపు (12వ తేదీన) భారీ నిరసన కార్యక్రమానికి కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు.వెన్నుపోటుకు రెండేళ్ళు నిరసన ర్యాలీ శుక్రవారం ఉదయం 9 గంటల కు పాత ఎమ్మెల్యే ఆఫీస్ నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు జరగనున్నదని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని ఎంపీ మండిపడ్డారు.ఎన్నికల సమయంలో ప్రజలకు రంగురంగుల మేనిఫెస్టోను చూపించి,సూపర్ సిక్స్ హామీలతో నమ్మించి,అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను వంచించారని బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ ప్రజల వీపున వెన్నుపోటు పొడిచిన ఈ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై చేపట్టే ఈ భారీ నిరసన ర్యాలీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,మరియు ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ప్రజల పక్షాన నిలబడి ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడుతున్న బాలుడికి రూ.57,859 ఆర్థిక సాయం..

**- మరింత మంది దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి**



**ఒంటిమిట్ట, మన జనప్రగతి, జూన్ 10: -** ఒంటిమిట్ట మండలం కొత్తమాధవరం గ్రామానికి చెందిన గుంటి ప్రసాద్‌లక్ష్మిప్రియ దంపతుల పెద్ద కుమారుడు జై కైలాష్ (10) బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడి వైద్య ఖర్చులు రోజురోజుకు పెరుగుతుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాలుడి పరిస్థితిని తెలుసుకున్న మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, దాతలు, మిత్రుల సహకారంతో విరాళాలు సేకరించి మొత్తం రూ.57,859ను బాలుడి తల్లి లక్ష్మిప్రియ ఫోన్‌పే ఖాతాకు మంగళవారం పంపించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాలుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ, జై కైలాష్ చికిత్సకు ఇంకా భారీ మొత్తంలో నిధులు అవసరమవుతున్నాయని తెలిపారు. సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు తమ వంతు సహాయం అందించి బాలుడి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. చిన్న మొత్తమైనా విరాళంగా అందిస్తే బాలుడి చికిత్సకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విరాళాలు పంపదలిచిన వారు మెటికల లక్ష్మిప్రియ అకౌంట్ నంబర్: 35368680192, ఫోన్‌పే: 8297278708 నెంబర్లకు పంపాలని సూచించారు. జై కైలాష్ త్వరగా కోలుకుని ఆరోగ్యవంతంగా తిరిగి ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ సంస్థ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్, సామల చెంగయ్య, ఉప్పల రామకృష్ణ, పుత్తా సుధీర్ రాయల్, జానపాటి సుబ్బరాయుడు, చింతగింజల సుధాకర్, పోలిచెర్ల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# పైపు లీకేజీ మరమ్మత్తుల కోసం తవ్విన గోతులు

**- రెండు నెలలుగా పూడ్చని అధికారులు**



**సిద్ధవటం, మన జనప్రగతి, జూన్ 10:-** మండలంలోని మాధవరం-1 గ్రామంలో త్రాగునీటి పైపు లీకేజీ మరమ్మత్తుల కోసం రెండు నెలల క్రితం తవ్విన గోతులను ఇప్పటికీ పూడ్చకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సచివాలయం-1 సమీపంలోని రహదారిపై ఉన్న గోతుల కారణంగా వృద్ధులు, వికలాంగులు, వాహనదారులు, వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు బుధవారం ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే గోతులు పూడ్చి రహదారిని వినియోగానికి అనుకూలంగా మార్చాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ, భారీ వాహనాల రాకపోకల వల్ల పైపులు దెబ్బతిని లీకేజీ ఏర్పడిందని, మరమ్మత్తుల కోసం గోతులు తవ్వామని తెలిపారు. మరో నాలుగు రోజుల్లో సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం

11 - 06 - 2026

# తలసేమియా,వ్యాధులకు బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌తో శాశ్వత చికిత్స సాధ్యం

**● డా. అశోక్ కుమార్ హెమటాలజిస్ట్ & బి.ఎం.టి ట్రాన్స్‌ప్లాంట్ వైద్యుడు**




**కాకినాడ మన జనప్రగతి జూన్ 10:–** చిన్నపిల్లల్లో కనిపించే తలసేమియా, సికిల్ సెల్ అనీమియా వంటి రక్త సంబంధిత వ్యాధులకు ఆధునిక వైద్య విధానమైన బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ ద్వారా శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ యూనిట్ సీనియర్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ నిపుణులు, హెమటో ఆంకాలజిస్ట్ డా. అశోక్ కుమార్ తెలిపారు. కాకినాడలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ రంగంలో విశేష పురోగతి సాధించామని అన్నారు. ఇప్పటివరకు 450 కు పైగా విజయవంతమైన బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్లు నిర్వహించినట్లు తెలిపారు.తలసేమియా, వంటి వ్యాధులు పిల్లల ఎదుగుదలకు తీవ్ర ప్రభావం చూపుతాయని, అయితే సరైన సమయంలో గుర్తించి చికిత్స ప్రారంభిస్తే పిల్లలు సాధారణ జీవితాన్ని గడపగలరని తెలిపారు.ప్రస్తుతం బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ మరింత సురక్షితంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. కుటుంబ సభ్యుల్లో సరిపోయే డోనర్ లభిస్తే చికిత్స విజయవంతం అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని అశోక్ కుమార్ వివరించారు.రక్తహీనత, తరచూ జ్వరం, బలహీనత వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులను సంప్రదించాలని సూచించారు. ప్రజల్లో ఈ వ్యాధులపై అవగాహన పెరగడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.అలాగే యశోద హాస్పిటల్స్‌లో లభ్యమయ్యే అధునాతన వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రతి నెల మూడవ శనివారం ఏలూరులో, అలాగే రెండవ బుధవారం కాకినాడ, రాజమండ్రిలో ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ మేనేజర్ నల్లం బాల వీరభద్రం, సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో విశిష్ట ముద్ర వేసిన పులి సత్యనారాయణ రెడ్డి



**కలికిరి, మన జనప్రగతి జూన్ 10:–** ప్రముఖ సామాజిక సేవకుడు, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు పులి సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం కలికిరిలో ఘనంగా నిర్వహించారు. సేవాభావం, సహకారం, మానవతా దృక్పథానికి ప్రతీకగా నిలిచిన ఆయనను పలువురు అభినందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పేద, నిరుపేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న వ్యక్తిగా పులి సత్యనారాయణ రెడ్డి ప్రత్యేక గుర్తింపు పొందారు. “అందరూ బాగుండాలి, అందులో తాను కూడా ఉండాలి” అనే తత్వంతో సమాజ సేవలో ముందుండి పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని పలువురు కొనియాడారు. ప్రస్తుతం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ పేద వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. అలాగే గండబోయనపల్లి శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్‌గా ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువల పరిరక్షణకు సేవలందిస్తున్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ మీడియా ప్రతినిధులకు అండగా నిలుస్తున్న ఆయన, వెస్టీజ్ సంస్థలో క్రియాశీలక సభ్యునిగా కూడా గుర్తింపు పొందారు. తన కృషి, పట్టుదలతో అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా రాయచోటికి చెందిన వినాయక కన్స్ట్రక్షన్ సంస్థ ప్రొప్రైటర్ కె. బాలకృష్ణారెడ్డి (బాబురెడ్డి) కలికిరిలోని ధరణి హోటల్‌లో పులి సత్యనారాయణ రెడ్డిని శాలువా కప్పి, పూలహారం వేసి ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ పులి సత్యనారాయణ రెడ్డి సేవలు సమాజానికి ఆదర్శమని, భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగించాలని ఆకాంక్షించారు. అభిమానులు, మిత్రులు, సామాజిక కార్యకర్తలు కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సబ్సిడీ విత్తన ప్రక్రియ



**తొండూరు మన జనప్రగతి జూన్ 10 :–** తొండూరు మండలంలో సబ్సిడీ వేరుశనగ విత్తన కాయల నమోదు ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభమవుతుందని మండల వ్యవసాయ అధికారి కె.రాజు తెలియజేశారు. తొండూరు మండలానికి మొత్తం 220 క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. వీటిని 40 శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేస్తామన్నారు. క్వింటా పూర్తి ధర రూ.10,200 కాగా,సబ్సిడీ రూ.4,080 పోను రైతు వాటాగా రూ.6,120 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఒక్కో రైతుకు కనిష్టంగా 30 కిలోలు,గరిష్టంగా 90 కిలోల విత్తన కాయలు అందజేస్తామని తెలిపారు. మండలంలో వేరుశనగ పంట సాగు చేసే రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం,ఫోన్ నంబర్ కలిగి ఉండి రైతు సేవ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకుని డబ్బులు చెల్లించాలని వారు సూచించారు. ఈ నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే విత్తన కాయల పంపిణీ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# సినీ రారాజు బాలకృష్ణ....



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 10:–** సినీ నటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సినీ రారాజు , ప్రజా మనిషి అని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ అన్నారు. స్థానిక గండి రోడ్డు లోని షబ్బీర్ కార్యాలయం వద్ద బుధవారం నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు కార్యకర్తల మధ్య ఆయన కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందించారు. అనంతరం షబ్బీర్ మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమలో ఐదు దశాబ్దాలకు పైగా తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు పొందిన బాలకృష్ణ వందకు పైగా చిత్రాల్లో నటించి ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించు కున్నారన్నారు. బాలకృష్ణ నటించిన అనేక చిత్రాలు తెలుగు చిత్రసీమలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయని తెలిపారు.సినీ రంగంతో పాటు ప్రజా జీవితంలోనూ సేవలందిస్తున్న బాలకృష్ణ ఆయురారోగ్యాలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా తెదేపా నేతలు పొట్టి పార్టీ మోహన్ రెడ్డి, పొద్దుటూరు తిప్పారెడ్డి, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు మూలి గంగాధర్ రెడ్డి,రామ సుబ్బారెడ్డి , నాగూరు కృష్ణారెడ్డి,నారాయణ రెడ్డి, మాబుషరీఫ్, ఇలియాస్, రమణ, అల్తాఫ్, ఇమ్రాన్, జాకీర్,అభిమానులు, పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ భవనంలో విశ్రాంతి భవనం నిర్మాణం కొరకు సైనిక్ సంక్షేమ అధికారికి వినతి

**కడప మన జనప్రగతి జూన్ 10:–** కడప నగరం లో సైనిక భవనం లోని విశ్రాంతి భవనం దాదాపు 20 సంవత్సరాల నుంచి ఇదిలావస్థలో ఉన్నదని కె.వి.రావు ఫౌండర్, ది కడప జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెవి రావు ఉమ్మడి కడప జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి కి ఏపీ రాష్ట్ర సైనిక్ డైరెక్టర్ కి వినతి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో నివసించు మాజీ సైనికులకు, వీరణారీమణులకు, మాజీ సైనిక సంఘం నాయకులకు, ఉమ్మడి కడప జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి ఏపీ రాష్ట్ర సైనిక్ డైరెక్టర్ లకు కడప నగరము లోని సైనిక భవన్ లోని విశ్రాంతి భవనం దాదాపు 20 సంవత్సరాలనుంచి సిద్ధిళావస్థలో వున్నా వాటి గురించి ఇక్కడ పనిచేసిన,చేస్తున్న ఏ అధికారి పట్టించుకోవటము లేదు. ఈ విషయము డైరెక్టర్ కి, ప్రిన్సిపల్ సెక్రటరీ హోం డిపార్ట్మెంట్ కి రాష్ట్ర గవర్నర్ కి మా అసోసియేషన్ ద్వారా తెలపటము జరిగినది. కడప జిల్లా సైనిక ఆఫీసునకు చాలా దూరము నుంచి వచ్చు మాజీ సైనికులు, వీర నారీమణులు ఒక పది నిమిషాలు విశ్రాంతి తీసుకొనుటకు సౌకర్యము లేదు, కనుక ప్రస్తుత జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, డైరెక్టర్ ప్రభుత్వము దృష్టికి తీసుకపోయి గవర్నర్ దగ్గర వున్నా ఫ్లాగ్ డే ఫండ్స్ ద్వారా నిర్మాణము చేపట్టేందుకు కోరడమైందన్నారు.

# వేంపల్లెలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వేంపల్లె మన జనప్రగతి జూన్ 10: –** వేంపల్లి పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల దృష్ట్యా గురువారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వేంపల్లె ఏపీ ఎస్పీడీసీఎల్ ఇన్చార్జ్ ఏఈ మైకేల్ జాక్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ మరమ్మతుల కారణంగా ఇక్కడి ఆర్టీసీ బస్టాండ్ ఏరియా, పోలీస్ స్టేషన్,ఆర్ అండ్ బి బంగ్లా,టీటీడీ కల్యాణ మండపం ఏరియా, ఉషాకిరణ్ స్కూల్ ఏరియా, చైతన్య స్కూల్ ఏరియా,గవర్నమెంట్ హాస్పిటల్,మౌని బాబా గుడి ఏరియా, 7 సచివాలయం ఏరియా, ఎస్బిఐ బ్యాంక్ ఏరియా, యూనియన్ బ్యాంక్ ఏరియా,గరుగు వీధి హై స్కూల్ ఏరియా, పాత గర్ల్స్ స్కూల్ ఏరియా,న్యూ గర్ల్స్ స్కూల్ ఏరియా, బాలి శెట్టి సందు, హచ్ టవర్ ఏరియాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలియజేశారు. ఇందుకు ఆయా ప్రాంతాల్లోని ప్రజలు తమకు సహకరించాలని ఆయన కోరారు.

# స్వచ్ఛ పథం కార్యక్రమంలో పాల్గొన్న కమలాపురం ఎమ్మెల్యే శ్రీ పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నూరు మన జనప్రగతి, జూన్ 10:–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “స్వచ్ఛ పథం” కార్యక్రమంలో భాగంగా కమలాపురం నియోజకవర్గంలోని చెన్నూరు మండలం, చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని అరుంధతి నగర్ కేసీ కెనాల్ ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి స్వయంగా పాల్గొని అరుంధతి నగర్ ప్రాంతంలోని డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు.అలాగే స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు స్పందనతో వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర” లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం కోసం ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు పిడిఓలు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రమదానం ద్వారా కాలువల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన గ్రీన్ అంబాసిడర్లు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలకు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అన్న క్యాంటీన్‌ల ద్వారా పేదల ఆకలి తీర్చుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**● పేదల పెన్నిధిగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**● రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి మన జనప్రగతి జూన్ 10 :–**అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆకలి తీర్చుతున్నారని రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన మండల టిడిపి అధ్యక్షులు గండికోట సుధాకర్ తో కలిసి రాయచోటి పట్టణంలోని మాసాపేట మార్కెట్ యార్డ్‌లో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌ను బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు రాష్ట్ర రవాణా,యువజన,క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు అన్న క్యాంటీన్ నిర్వహణ,భోజన నాణ్యత,పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా క్యాంటీన్‌లో అందిస్తున్న భోజనాన్ని స్వయంగా తీసుకుని రుచి చూశారు.ఆహారం నాణ్యతగా ఉండటంతో పాటు పరిశుభ్రత కూడా సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు.అనంతరం సిబ్బందితో మాట్లాడి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా సేవలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారని తెలిపారు.రాయచోటిలో అన్నా క్యాంటీన్ ప్రారంభించిన నాటి నుండి మంత్రి రాంప్రసాద్ రెడ్డి తన సొంత నిధులతో పేదలకు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఉచితంగా మూడు పూటలా భోజనం అందిస్తున్నారని కొనియాడారు.సాధారణంగా అన్నా క్యాంటీన్లలో ఐదు రూపాయలు వసూలు చేసే విధానం ఉన్నప్పటికీ,రాయచోటిలో మాత్రం మంత్రి ప్రత్యేక చొరవతో పూర్తిగా ఉచితంగా భోజనం అందించడం అభినందనీయమన్నారు.పేదలు,కార్మికులు, నిరుపేద కుటుంబాలకు అన్నా క్యాంటీన్ అండగా నిలుస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు.ప్రతి రోజు వందలాది మంది అన్నా క్యాంటీన్ సేవలను వినియోగించుకుంటున్నారని చెప్పారు.భోజన నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా నిర్వహణ కొనసాగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులపై నియంత్రణ అవసరం: దేరంగుల శ్రీకాంత్




**సిద్ధవటం, మన జనప్రగతి, జూన్ 10:–** ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు, పుస్తకాల పేరుతో అదనపు వసూళ్లు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతున్నాయని సిద్ధవటం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన పార్టీ యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్ విమర్శించారు. అడ్మిషన్ల సమయంలో ఒక విధంగా చెప్పి, విద్యార్థులు చేరిన తర్వాత వివిధ రకాల ఫీజులు వసూలు చేయడం సరికాదన్నారు. రోజువారీ కూలి పనులు చేసుకునే కుటుంబాలు తమ పిల్లలను చదివించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. తమిళనాడులో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రత్యేక జీవో తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని శ్రీకాంత్ సూచించారు.

# ప్లాస్టిక్ రహిత పంచాయతీకి సహకరించాలి



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 10:–** వేంపల్లె పంచాయతీని ప్లాస్టిక్ రహిత పంచాయతీగా మార్చేందుకు ప్రతి వ్యాపారస్తుడు సహకరించాలని పంచాయతీ స్పెషల్ అధికారి వెంకట సుబ్బయ్య, పంచాయతీ ఇన్ ఛార్జ్ ఈఓ రమణయ్య కోరారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో టిడిపి నేతలతో కలిసి ప్లాస్టిక్ నిర్మూలనపై స్పెషల్ అధికారి వెంకట సుబ్బయ్య, వేంపల్లి ఎంపీడీవో కులాయమ్మ,ఈఓఆర్ డి రామ్మోహన్ రెడ్డి పంచాయతీ ఇన్ చార్జ్ ఈఓ రమణయ్యలు చర్చించారు. ఈ నెల ఆఖరు నాటికి వేంపల్లెలో దుకాణాలు పెట్టుకొన్న వ్యాపారస్తులు అందరూ ప్లాస్టిక్ కవర్లును పూర్తిగా విక్రయించుకోవాలని కోవాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లు నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు దుకాణాదారులకు నోటీసుకు కూడ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జూలై 1 నుండి దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు విక్రయాలు చేస్తే అలాంటి దుకాణాల యాజమానులపై జరిమానాలు విధించి చర్యలు తీసుకొంటామని తెలిపారు. కాబట్టి ప్రతి దుకాణాదారుడు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మాట్లాడుతూ మన ఊరు మన వేంపల్లి అనే నినాదంతో ప్రతి ఒక్కరూ వేంపల్లి అభివృద్ధికి సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి ఉపాధ్యక్షుడు వీరభద్ర, మొండోండ్ గౌస్, నామ వేమకుమార్ బిజెపి నాయకుడు గాలి హరి ప్రసాద్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఓట్ల సవరణ ప్రక్రియపై సమీక్ష




**కడప మన జనప్రగతి జూన్ 10:–** నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – 2026 ఓట్ల సవరణ కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయి బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు, కన్వీనర్లు, కో–కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి జోనల్ కో–ఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి పాల్గొని క్షేత్రస్థాయి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జూన్ 15 నుంచి ప్రారంభం కాబోతున్న ఇంటింటి వెరిఫికేషన్ సర్వేలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని విభాగాల కమిటీలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త ఓట్ల నమోదుతో పాటు డూప్లికేట్ ఓట్ల తొలగింపుపై నిరంతరం అధికారులు ప్రజలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో టిడిపి నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, ఫిషరీస్ చైర్మన్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 10 :-** యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని వృషభాష లేశ్వర దేవస్థాన చైర్మన్ పీవీ రమణ ఆలయ కార్యనిర్వాహణ అధికారి సుభాష్ లు అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్, దేవాదాయ-ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు వేంపల్లె లోని వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం యోగా మాస్టర్ రామచంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా కార్యక్రమాల్ని నిర్వహించారు. అనంతరం ధ్యానం చేయించి ధ్యానం యొక్క లాభాలు వివరించారు. యోగా సనాల చేయడం వల్ల ఆరోగ్యం మెరు గుపడుతుందన్నారు. ఆసక్తి కలిగిన భక్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్, సహాయ అర్చకులు తిరుమల వేణు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిడి సర్వే లాండ్స్ బాధ్యతల స్వీకరణ



**కడప,టౌన్ మన జనప్రగతి జూన్ 10:-** అన్నమయ్య జిల్లా సర్వే మరియు భూమి రికార్డుల అధికారి గా విధులు నిర్వహించిన జే. భరత్ కుమార్ పదోన్నతి పొంది, వైఎస్సార్ కడప జిల్లా సర్వే మరియు భూమి రికార్డుల కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. జిల్లాలో సర్వే, భూమి రికార్డుల నిర్వహణ, సేవల మెరుగుదల తదితర అంశాలపై చర్చించారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 10:-** బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని వేంపల్లి పట్టణ సిఐ నరసింహులు అన్నారు పట్టణం లోని శ్రీరామ్ నగర్ కాలనీలో బుధవారం సాయంత్రం ఆయన పర్యటించి కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఇళ్లల్లో ఉన్న యువతులు మేజర్లు అయిన తర్వాతే వివాహాలు చేయాలన్నారు. ఈ విషయమై తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. మహిళల భద్రతపై పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఫోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్ తదితర చట్టాల గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరి ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### - డాక్టర్ దాసరి రవిశంకర్ అభినందన



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 10:-** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యదర్శి,ప్రభుత్వ విప్ మరియు గౌరవ ఎమ్మెల్సీ పిడుగు హరి ప్రసాద్‌కు పులివెందుల నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, “జనసేన పార్టీ ఆశయాల కోసం, సమాజంలో మార్పు కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న ఆత్మీయ నాయకులు హరి ప్రసాద్. కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా నిలుస్తూ, అందరినీ కలుపుకు పోయే మీ వ్యక్తిత్వం మాకు ఎంతో స్ఫూర్తి“ అని కొనియాడారు. “ఈ పుట్టినరోజు మీకు మరెన్నో విజయాలను, మరిన్ని గొప్ప బాధ్యతలను తీసుకురావాలి. ప్రజల గుండెల్లో నిలిచిపోయే నాయకుడిగా మీరు మరెన్నో ఏళ్లు ప్రజలకు సేవలందించాలి “అని డాక్టర్ రవిశంకర్ మనసారా ఆకాంక్షించారు.

## విబిజీ రాంజీ పథకం గ్రామీణులకు వరం



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 10:-** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టం స్థానంలో తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్ చట్టం గ్రామీణుల కు వరమని భాజాపా వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రధానిగా పదవి చేపట్టి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వేంపల్లి పట్టణానికి సమీపాన పాములూరు గుట్టలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన స్థానిక భాజపా నాయకులతో కలిసి పరిశీలించి అక్కడ ఉన్న కూలీలతో మాట్లాడారు. రాబోయే కొత్త చట్టం గురించి కూలీలకు వివరించారు. ఈ చట్టం జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానుందని, పాత చట్టంలో ఉన్న 100 రోజుల ఉపాధి పరిమితిని, కొత్త చట్టం ప్రకారం 125 రోజులకు పెంచారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి భద్రత కల్పించడం, శాశ్వత మౌలిక వసతుల అభివృద్ధి మరియు గ్రామీణ ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్య మన్నారు . ఈ కొత్త చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం వాటా అరవై శాతం, రాష్ట్ర ప్రభుత్వం వాటా నలభై శాతం భాగస్వామ్యం చేయడం వలన ఈ పథకానికి సంబంధించిన నిధులు పక్కదారి పట్టకుండా అలాగే రాష్ట్ర ప్రభుత్వాలకు జవాబు దారీతనం పెంచే విధంగా ఉన్నాయన్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం వారపు వేతనం, త్వరితగతిన చెల్లింపు, పని 15 రోజుల్లో అందుబాటులో లేకపోతే నిరుద్యోగ భృతి , పథకం పనులు అన్ని ఆన్లైన్లో డిజిటల్ ప్లాట్ ఫాంలో పారదర్శకంగా జరిగేలా చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ, వేంపల్లి మండల బీజేపీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, వృషభాచలేశ్వర దేవాలయ కమిటీ సభ్యుడు సునీల్ , జిల్లా ఎస్.సి మోర్చా ఉపాధ్యక్షులు శ్రీను, జిల్లా సెల్ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లె రోడ్డులో జూద స్థావరంపై పోలీసుల దాడి

### ● ఎనిమిది మంది జూదరుల అరెస్ట్, రూ.10,030 నగదు స్వాధీనం

**పులివెందుల, మన జనప్రగతి జూన్ 10:-** పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లె రోడ్డులో నిర్వహిస్తున్న జూద స్థావరంపై పోలీసులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఎస్సై తిమోతి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కలిసి చేపట్టిన ఈ దాడుల్లో మొత్తం ఎనిమిది మంది జూదరులను అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన వారి వద్ద నుంచి రూ. 10,030 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తిమోతి తెలిపారు. జూదం నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో దాడులు చేపట్టగా, నిందితులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారని చెప్పారు. అరెస్టు చేసిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు కొనసాగిస్తుందని ఎస్సై పేర్కొన్నారు.

## అట్టహాసంగా బొమ్మన సుబ్బరాయుడు జన్మదిన వేడుకలు




**కడప మన జనప్రగతి జూన్ 10:-** నగరంలోని వై జంక్షన్ సర్కిల్లో భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు జన్మదిన వేడుకలు బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. బుధవారంఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభిమానుల కేరింతల మధ్య బాణసంచా కాల్చి వై జంక్షన్ సర్కిల్లో గజమాలతో పెద్ద కేక్ కట్ చేసి పుట్టినరోజు జరుపుకోవడం ఎంత సంతోషకరమని తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలు సుఖశాంతులు కలగాలని పార్టీ పరంగా ఎన్నో పదవులు పొంది పార్టీ అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు. ప్రజలకు ఎన్నో సేవలు చేయాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వంగల శశిభూషణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, బిజెపి నాయకులు బీరం సుబ్బారెడ్డి, పవన్ కుమార్, సురేంద్ర, శ్రీకాంత్, ఉప్పు శ్రీకాంత్, నివేద్, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పుట్లంపల్లిలో గ్రామ సభ



**కడప రూరల్ మన జనప్రగతి జూన్ 10:-** సైబర్ క్రైమ్ , బాల్యవివాహాలు , చీటింగ్, సోషల్ మీడియా వల్ల కలిగే అనర్ధాలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన రిమ్స్ పి.ఎస్ సి.ఐ ఎం. రాజగోపాల్‌జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలను పోలీసు అధికారులు సందర్శించి ప్రస్తుతం జరుగుతున్న నేరాలు, సోషల్ మీడియా వల్ల కలిగే అనర్ధాలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. అందులో భాగంగా బుధవారం సాయంత్రం రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పుట్లంపల్లి గ్రామంలో రిమ్స్ పి.ఎస్ సి.ఐ ఎం. రాజగోపాల్ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రిమ్స్ పి.ఎస్ సి.ఐ ఎం. రాజగోపాల్ మాట్లాడుతూ,పేకాట, గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా విక్రయిస్తే అటువంటి వారిపై పోలీసు శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్, భూతగాదాలు, మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు , చీటింగ్ , సోషల్ మీడియా పోస్టులు, పోక్సో కేసుల వంటి వాటిపై గ్రామ సభ నిర్వహించారు. అదేవిధంగా నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంటుందని ఎక్కడైనా గొడవలు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని రిమ్స్ పి.ఎస్ సి.ఐ ఎం. రాజగోపాల్ హెచ్చరించారు. నేరాల నియంత్రణ కోసం పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా ప్రజలు కూడా మీ గ్రామాలలో, కాలనీల లో, ఎక్కడైనా ఏ సమస్యలు ఉన్నా, అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నా వెంటనే డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని రిమ్స్ పి.ఎస్ సి.ఐ ఎం. రాజగోపాల్ తెలియజేశారు. ఈ గ్రామ సభలో రిమ్స్ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవగిరి క్రాస్‌లో పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దిశానిర్దేశం


### ● ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంపై బీఎల్ఏలకు అవగాహన



**బొమ్మనహల్ మన జనప్రగతి జూన్ 10:-** బొమ్మనహల్ మండల పరిధిలో దేవగిరి క్రాస్‌లో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమంపై బీఎల్ఏలు (బూత్ లెవెల్ ఏజెంట్స్) యూనిట్ ఇన్‌చార్జీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు,అనంతరం అన్ని గ్రామాల నుంచి విచ్చేసిన బీఎల్ఏలు,యూనిట్ ఇన్‌చార్జీలతో సమావేశమై ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ..ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు కావడంతో పాటు అర్హత లేని పేర్ల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల నమోదు,మార్పులు, చేర్పులు,తొలగింపుల ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని కోరారు,ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటర్ల జాబితా అత్యంత కీలకమని పేర్కొంటూ,ఓటు హక్కు కలిగిన ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు, ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు,ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు తిమ్మరాజు,కొత్తపల్లి మల్లికార్జున,ఎంపీపీ ముల్లంగి నాగమణి,నారాయణస్వామి, కే.మహేంద్ర,మండల కన్వీనర్ మల్లేన్న,కె.మల్లికార్జున,బలరామిరెడ్డి, కేశవరెడ్డి,ధనుంజయ, అప్పారావు,కేసప్ప,సోమనాథ్ గౌడ్,ఎచ్.ఆనంద్,యస్.జి. వన్నురుస్వామి ,కావలి వేమన్న, సుంకన్న,సీ.వన్నురుస్వామి, సొల్లాపురం బాబు,నర్సరీ శీన నవీన్,వేపమాను లేపాక్షి,సంగప్ప, కృష్ణాపురం శీనా,సైకిల్ షాప్ హనుమంతు,కావలి ప్రభాకర్ గ్యాస్ గోవింద, లేపాక్షి,దివాకర్, ఖాషింవలి,రవిచద్ర,రామస్వామి, పోటో కుమార్,రమేష్,రవి, వెంకటకృష్ణ, అనిల్, చేన్నప్ప,నటరాజు,చంద్ర,మరియు అభిమాన నాయకులు,యువ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## 2.0 డిజిటల్ సిస్టం ద్వారా ఎరువుల పంపిణీ

### ● మండల వ్యవసాయ అధికారి రామాశీజుల రెడ్డి



**సింహాద్రిపురం మన జనప్రగతి జూన్ 10:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో డిజిటల్ సంస్కరణకు శ్రీకారం ఏపీ ఏఐఎంఎస్ 2.0 ద్వారా యూరియా మరియు డిఏపి ఎరువుల చేపడుతోందని మండల వ్యవసాయ శాఖ అధికారి రామానశీజుల రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పత్రికలకు అందించినటువంటి సమాచారం మేరకు ఖరీఫ్ సీజన్ 2026 కు యూరియా మరియు డిఏపి కొనుగోలు ఏపీ ఏ ఏఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా ఎరువులను విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రైతు సేవా కేంద్రాలు మరియు ప్రైవేట్ షాపులు కూడా ఈ యాప్ ద్వారానే ఎరువులను విక్రయించాలని తెలియజేశారు. గత ఖరీఫ్ సీజన్లో రైతులు పంట సాగు చేసిన డేటా ఆధారంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిపాదించిన మోతాదు ప్రకారం యూరియా మరియు డి ఏ పి రైతులకు అందించడం జరుగుతుందని అలాగే కౌలు రైతులు ఎరువులు పొందాలంటే తప్పనిసరిగా కౌలు కార్డు తీసుకోవాలని దీని కోసం సంబంధిత రైతు సేవా కేంద్రం సిబ్బందిని లేదా రెవెన్యూ శాఖ సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. ఏపీ ఏఐఎంఎస్ 2.0 ద్వారా వాతావరణ సమాచారం మార్కెట్ ధరలు పంటల వారీగా చీడ మరియు పేటల సమాచారం ఎరువుల పంపిణీ వంటి ప్రయోజనాలు కలవని కావున రైతాంగం ఈ యాప్ ను సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు.

## ‘సర్‘ పై టీడీపీ శ్రేణులకు అవగాహన సదస్సు




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 10:-** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా పునఃపరిశీలన కార్యక్రమంపై తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించేందుకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కొర్రపాడు రోడ్డులోని ఎస్‌కేఎస్‌సీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జీలు, బీఎల్ఏలు, పార్టీ నాయకులకు ‘సర్‘ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమానికి ముందు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే నందమూరి బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఓటు విలువైనదని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన యువతను ఓటరు జాబితాలో నమోదు చేయించడంతో పాటు మరణించిన వారి పేర్ల తొలగింపునకు అవసరమైన సమాచారాన్ని బీఎల్‌వోలకు అందించాలని సూచించారు. బూత్ లెవెల్ అధికారులతో సమన్వయంగా పనిచేస్తూ ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ ముక్తియార్, నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి, బేపారి జాకీర్ అహమ్మద్, కొండవీటి భావన, శ్రీనివాసాచారి, వైఎస్ జబివుల్లా, ఈవి సుధాకర్ రెడ్డి, ఆసం రఘురామిరెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమష్టి చర్యలు అవసరం

**● జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ● రహదారుల ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం చేయాలి**




**కడప,మన జనప్రగతి జూన్ 10 :-** వైఎస్సార్ కడప జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను మరింత తగ్గించి, ప్రాణనష్టాలను నివారించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా రహదారి భద్రతా కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో.. జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఏఎస్పీలు విభూకృష్ణ, రామ్నాథ్ హెగ్డే హాజరయ్యారు.జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో రోడ్డు ప్రమాదాల గణాంకాలు, జీరో ఫెటాలిటీ డిస్ట్రిక్ట్ కార్యక్రమం, హైవేలపై ఆక్రమణల తొలగింపు, పీఎం రాహత్ పథకం అమలు, కడపరేణిగుంట జాతీయ రహదారి మరమ్మతుల పురోగతిపై సమీక్షించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను జిల్లాలో మరింత కఠినతరం చేసి.. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో 2026 మే నెల వరకు నమోదైన రోడ్డు ప్రమాదాల వివరాలను పరిశీలించిన కలెక్టర్, ప్రమాదాల మొత్తం సంఖ్య స్వల్పంగా తగ్గినప్పటికీ ప్రమాద మరణాలు, హెల్మెట్ వినియోగం లేకపోవడం వంటి అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్య ప్రమాదాలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ఆ సమయాల్లో ప్రత్యేక నిఘా, పటిష్ట ట్రాఫిక్ అమలు చర్యలు చేపట్టాలని పోలీసు శాఖకు సూచించారు.జిల్లాలో గుర్తించిన 51 బ్లాక్‌స్పాట్లు, 125 జీరో ఫెటాలిటీ క్రాష్ ప్రోన్ ప్రాంతాలు, 162 యాక్షనబుల్ ప్రదేశాల వద్ద తక్షణ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న బ్లాక్‌స్పాట్‌ల సవరణ పనులను వేగవంతం చేసి, హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, సోలార్ లైటింగ్, ట్రాఫిక్ సూచికల ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు.హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు కొనసాగించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారి డ్రైవింగ్ లైసెన్సుల సస్పెన్షన్ ప్రక్రియను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు.హైవేలపై అక్రమ పార్కింగ్, అనధికార మీడియన్ ఓపెనింగ్‌లు, ఆక్రమణలు ప్రమాదాలకు కారణమవుతున్నందున సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక హైవే భద్రతా టాస్క్‌ఫోర్స్, సర్వైలెన్స్ బృందాలు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులపై ప్రమాద నివారణ చర్యలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని స్పష్టం చేశారు.పీఎం రాహత్ (క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్) పథకం అమలు, గోల్డెన్ అవర్‌లో బాధితులకు వైద్య సేవల అందుబాటుపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందేలా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారుల్లో డివైడర్లను బ్రేక్ చేసి.. వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను పాటించాలన్నారు. రోడ్ల ప్రమాదాలకు.. ఎన్ఫోర్స్ మెంట్ అధికారుల నిర్లక్ష్యం కారణం కాకూడదన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు ఫైల్ చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం రూల్స్ అతిక్రమించే వారిపై ఫైన్లు, కేసులు నమోదు చేయాలన్నారు. అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ వీర్రాజు, కే ఎంసి అధనపు కమిషనర్ రాకేష్ చంద్రం, కమిటీ సభ్యులైన జిల్లా.వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నాగరాజు, ఆర్ అండ్ బి శాఖ ఎస్.ఈ. చంద్రశేఖర్, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, కమీటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భూమన కుటుంబానికి రోజులు దగ్గర పడ్డాయి

**భూమన బాధితులు త్వరలో రోడ్డు మీదకి రావడం ఖాయం: శాప్ చైర్మన్ రవి నాయుడు..**

**తిరుపతికి శాపంగా మారిన భూమన కుటుంబం: టీడీపీ సీనియర్ నేత జేబి. శ్రీనివాస్**




**తిరుపతి మన జనప్రగతి జూన్ 10:-** తిరుమల, తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ ల అరాచకాలు, పాపాలు రోజురోజుకు ఎక్కువ అయిపోతున్నాయని, వారి పాపాలు పండే రోజులు దగ్గరపడ్డాయని శాప్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి అనిమిని రవి నాయుడు తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో టిడిపి రాష్ట్ర సీనియర్ నేత జేబీ శ్రీనివాస్, ఆ పార్టీ నాయకులతో కలిసి శాప్ చైర్మన్ రవి నాయుడు మీడియాతో మాట్లాడారు. భూమన కుటుంబ దౌర్జన్యాలకు, భూ ఆక్రమణలకు మోసపోయిన బాధితులంతా త్వరలో రోడ్డుమీదకు రావడం ఖాయమన్నారు. పేద సామాన్య మధ్యతరగతి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారి స్థలాలను, భూములను దౌర్జన్యంగా లాక్కోవడం భూమన కుటుంబానికి మొదటి నుంచి అలవాటేనని పేర్కొన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి నీచమైన చరిత్ర తిరుపతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిందేనని, ఆయన నీతి మాటలు మాట్లాడడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తిరుపతి నియోజకవర్గంలో ఉన్న రెండు బలమైన సామాజిక వర్గాలను అణచివేయాలని మొదటి నుంచి కరుణాకర్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు అభినయ్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని రవి నాయుడు హెచ్చరించారు. అనంతరం టిడిపి రాష్ట్ర సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ భూమన అభినయ్ రెడ్డి డిప్యూటీ మేయర్ గా ఉన్న సమయంలో నగరపాలక సంస్థ టి డి ఆర్ బాండ్ల పేరిట వందల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఇటీవల విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులే తేల్చి చెప్పారన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రానికి భూమన కుటుంబం శాపంలా తయారైందని ఆరోపించారు. తిరుపతి నగరం అంటే శ్రీ వెంకటేశ్వర స్వామి గుర్తుకు వస్తుందని, కానీ వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి అంటే దొంగ ఓట్లు, గంజాయి, వందల కోట్ల టిడిఆర్ బాండ్ల కుంభకోణం,లకు నిలయంగా మార్చేశారని పేర్కొన్నారు. భూమన కరుణాకర్ రెడ్డిని నమ్ముకున్న అధికారులు నేడు చట్టం ముందు దోషులుగా నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తిరుపతి నియోజకవర్గాన్ని ఏదో ఉద్ధరింప చేస్తారని తండ్రి, కొడుకు చంకలు గుద్దుకుంటూ మురిసిపోతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాములో వాళ్ళిద్దరూ చేసిన అరాచకాలు, అన్యాయాలు దౌర్జన్యాలు భూ ఆక్రమణలకు రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 63 వేల ఓట్ల తేడాతో ప్రజలే ఓడించారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచారని, సొంత బాబాయ్ గొడ్డలిపోటుకు గురైన విషయం రెండు రాష్ట్రాల ప్రజలందరికీ తెలుసునన్నారు. అలాంటి పార్టీలో ఉన్న కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ లకు వెన్నుపోటు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తిరుపతిలో భూమన కుటుంబాన్ని నమ్ముకుని ఆస్తులు అమ్ముకున్న వాళ్ళకి వారిద్దరూ పొడిచిన వెన్నుపోటు అందరికీ తెలిసిందే అన్నారు. కరుణాకర్ రెడ్డి ఒక డ్రామా కంపెనీ నడుపుతున్నాడని, ఇంట్లోనే సెట్టింగులు వేసి డ్రామా ఆర్టిస్టులతో భూమన కుటుంబం ఆడే నాటకాలు తిరుపతి జనం ఎప్పటికీ నమ్మే పరిస్థితులలో లేరన్నారు. భూమన కరుణా కర్ రెడ్డి అవినీతి అక్రమాల గురించి మాట్లాడుతుంటే తిరుపతి నగర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమా వేశంలో శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్, మాచర్ల రఘురాం, తెలుగు యువత నేత రంజిత్ నాయుడు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన సేవలు అందించాలి

**● నిర్వహణ లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**● అంగన్వాడి టీచర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశం**



**గాలివీడు,మన జనప్రగతి జూన్ 10:-** అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు. బుధవారం గాలివీడు మండలం వెలిగల్లు పెద్ద తాండలోని వీపీ తాండ అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కేంద్రంలోని వసతులు, పిల్లల హాజరు, సిబ్బంది విధి నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పిల్లలతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. పిల్లలు ప్రాథమిక విషయాలకు కూడా సమాధానాలు చెప్పలేకపోవడం, నాలుగేళ్ల వయస్సు ఉన్న కొంతమంది పిల్లలకు తమ పేరు చెప్పే స్థాయి అవగాహన కూడా లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.పిల్లల బరువును కలెక్టర్ స్వయంగా తనిఖీ చేసి, ప్రతి నెల పిల్లల బరువు, ఎత్తు నమోదుకు సంబంధించిన రికార్డులు సక్రమంగా నిర్వహించడం లేదని గుర్తించారు. అలాగే అంగన్వాడి కేంద్రం పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ లోపించడం, కేంద్రం లోపల మరియు వెలుపల పరిశుభ్రత సరిగా లేకపోవడం గమనించారు.స్టోరేజ్ గదిని పరిశీలించిన కలెక్టర్, అక్కడ సామగ్రి అస్తవ్యస్తంగా ఉండటం, సరైన నిర్వహణ లేకపోవడం, దుర్వాసన వస్తుండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం, రికార్డుల నిర్వహణలో లోపాలు, పారిశుధ్య సమస్యలు ఉన్నందున వాటిని వెంటనే సరి చేయాలని, విధినిర్వహణలో పనితీరు మెరుగుపరచుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, పిల్లల విద్య, ఆరోగ్యం, పోషణ అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్ రెడ్డి, సంబంధిత అధికారులు, అంగన్వాడి సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ బస్టాండ్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి: కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.

**తిరుపతి మన జనప్రగతి జూన్ 10:-** భక్తులు, ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ నందు పారిశుధ్యం మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి అధికారులకు సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా బుధవారం ఉదయం ఎర్ర మిట్ట, ఆర్టీసీ బస్టాండ్ లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వివిధ ప్రాంతాల నుండి యాత్రికులు పెద్ద సంఖ్యలో తిరుపతికి వస్తుంటారని, వారు అడుగు పెట్టె ఆర్టీసీ బస్టాండ్ ను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పరిసరాలాత్ పాటు మరుగుదొడ్లు, డ్రైనేజి కాలువలు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. దుకాణాల వద్ద చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి నిషేదించాలని దుకాణదారులను ఆదేశించారు. యర్రమిట్ట, గిడ్డంగి వీధి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి అన్ని కాలువల్లో చెత్తను, వీధుల్లో చెత్త పడకుండా తొలగించాలని సిబ్బందికి సూచించారు. పాదచారులకు ఇబ్బందికరంగా పుట్ పాత్ లపై ఉన్న వాటిని తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఆర్టిసి డి. పి.టి.ఓ, జగదీష్, డి.సి.టి.ఎం. విశ్వనాథ్, శానిటరీ సూపర్ వైజర్లు సుమతి, చెంచయ్య, నగరపాలక సంస్థ, ఆర్టీసీ పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.


## పత్తికొండ మండల పరిధిలోని పెండ్లిమాన్

**- తండా గ్రామం నందు గ్రామపంచాయతీ..**



**పత్తికొండ మన జన ప్రగతి జూన్ 10:-** కార్యాలయము కొరకు స్థలం మంజూరు చేయబడినది. అయితే, సదరు స్థలము వివాద ములో అభ్యంతరము వ్యక్తం చేయడం వల్ల ,పత్తికొండ డిప్యూటీ ఎంపీడీవో ఆర్ఐ , వీఆర్ఓ మరియు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ సంయుక్తంగా పెండ్లి మాన్ తాండ గ్రామా న్ని సందర్శించి, గ్రామపంచాయతీ కార్యాలయమునకు మంజూ రైన స్థలానికి సంబంధించిన వివాదాన్ని పరిష్కరించడం జరిగినది


## రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించండి: జెసి నిధి మీనా



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 10:-** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేను సర్వేయర్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో చిన్నయ్య సమక్షంలో నియోజకవర్గ స్థాయి అందరు తాసిల్దారులు, సర్వేయర్లు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ భూములపై జరుగుతున్న రి సర్వే పనులు ఎంతవరకు వచ్చాయని అధికారులు అడిగి తెలుసుకున్నారు. పాస్ బుక్కులు ఇతర పత్రాలను పరిశీలించి ఖచ్చితమైన సర్వేను చేపట్టాలన్నారు. ఆన్లైన్ లో పొందుపరచాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగడా పారదర్శకంగా జరిగే విధంగా చూడాలని సూచించారు. త్వరితగతిన రీసర్వే పనులు ముగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ చిన్నయ్య, పులివెందుల డిఎస్పి మురళి నాయక్, నియోజకవర్గంలో తాసిల్దార్లు, సర్వేలు పాల్గొన్నారు.

## భారత ప్రధానిగా నరేంద్ర మోడీ రికార్డు దేశ ప్రజల విశ్వాసానికి ప్రతీక

**● బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ**



**బద్వేలు, మన జనప్రగతి, జూన్ 10:-** దేశం లో ఎన్నికైన ప్రధాన మంత్రుల్లో అత్యధిక కాలం పదవిలో ఉన్న ప్రధానిగా నరేంద్ర మోడీ బుధవారంనాడు రికార్డు నెలకొల్పడం నవ భారత ఆవిష్కరణకు శుభ సూచకమని సుప్రజ వ్యాఖ్యానించారు. మే 26, 2014న ప్రధానిగా ప్రమాణం స్వీకారం చేసిన మోడీ ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు . ఇప్పటి వరకు దేశ ప్రధానులుగా చేసిన 11 మందిలో మొదటి ప్రధాని స్వర్గీయ నెహ్రూ 4,398 రోజులు పదవిలో ఉన్నారు. గత పన్నెండేళ్లలో ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలో పలు రంగాల్లో అనూహ్యమైన, సానుకూలమైన, ప్రజోపకరమైన మార్పులు సంభవించాయని, ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా దేశ ఖ్యాతి ఇనుమడించిందని తెలిపారు. 2014 లోక్ సభ ఎన్నికలకు ముందు కొన్నేళ్లుగా దేశంలో నెలకొన్న అస్తవ్యస్థ పరిస్థితుల వల్ల నైరాశ్యానికి గురై సమర్ధవంతమైన నాయకుని కోసం ఉవ్విళ్లూరిన ప్రజలు నరేంద్ర మోడీని స్పష్టమైన మెజారిటీతో ప్రధానిగా ఎన్నుకున్నారని గుర్తు చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు వారు తనపట్ల ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సమర్ధ నాయకత్వం, సుపరిపాలన, సంస్కరణలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పటిష్ట అమలు ద్వారా మరో రెండు సార్లు ప్రధానిగా ఎన్నికవడం విశేషమని అన్నారు.

# భక్తుల పాలిట "అక్షయ పాత్ర" టీటీడీ నిత్యాన్నదాన కార్యక్రమం

## 15.8 టన్నుల బియ్యంతో నిత్యం మహాయజ్ఞంలా కొనసాగుతున్న అన్నప్రసాద సేవ

## 2026 జనవరి నుండి మే వరకు 4.40 కోట్లకు పైగా సర్వింగ్స్





**తిరుమల మన జనప్రగతి జూన్ 10:-** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో టీటీడీ నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఉచిత అన్నదాన కార్యక్రమం నిత్యం మహాయజ్ఞంలా కొనసాగుతోంది. దేశ విదేశాల నుంచి తిరుమలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తూ టీటీడీ సేవాభావానికి ప్రతీకగా నిలుస్తోంది. 1985 ఏప్రిల్ 6న ప్రారంభమైన నిత్య అన్నదాన పథకం ప్రస్తుతం శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో నిర్వహించబడుతోంది. సాధారణ రోజుల్లో సుమారు 1.80 లక్షల నుంచి 1.90 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరిస్తుండగా, వారాంతాల్లో ఈ సంఖ్య 3 లక్షలకు మించి ఉంటుంది. **రోజుకు 3 లక్షల సర్వింగ్స్ .** గత మూడు నెలల సగటు గణాంకాల ప్రకారం రోజుకు సుమారు 70 వేల మందికి పాలు, టీ, కాఫీ వంటి పానీయాలు అందిస్తున్నారు. అలాగే 60,200 మందికి అల్పాహారం, 99,500 మందికి మధ్యాహ్న భోజనం, 56,700 మందికి రాత్రి భోజనం వడ్డిస్తున్నారు. ఈ విధంగా రోజుకు దాదాపు 3 లక్షల సర్వింగ్స్ భక్తులకు అందుతున్నాయి. ప్రధాన అన్నప్రసాద భవనం అయిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో రోజుకు 82 వేల మందికి పైగా భోజనాలు అందుతుండగా, శ్రీ అక్షయ కిచెన్, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కాంపార్టుమెంట్లు, నారాయణగిరి షెడ్లు, క్యూ లైన్ల వెలుపల ఏర్పాటు చేసిన కేంద్రాలు, రాూజ అన్నప్రసాద భవనాలు తదితర ప్రాంతాల్లో లక్షలాది మంది భక్తులకు ఆహారం, పానీయాలు అందిస్తున్నారు. **15.8 టన్నుల బియ్యంతో భక్తులకు నాణ్యమైన ఆహారం.** భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు రోజుకు సుమారు 15,788 కిలోల బియ్యం వినియోగిస్తున్నారు. అదేవిధంగా 3,110 కిలోల సన్‌ఫ్లవర్ ఆయిల్, 2,861 కిలోల కందిపప్పు, 2,832 కిలోల సుజీ రవ్వ, 2,825 కిలోల గోధుమ రవ్వ, 1,729 కిలోల మినప్పప్పు, 1,436 కిలోల ఉప్పు, 1,276 కిలోల బెల్లం, 497 కిలోల చింతపండు వినియోగిస్తున్నారు. అలాగే రోజుకు 4,375 కొబ్బరికాయలు, 430 కిలోల చక్కెర, 309 కిలోల ఎండు మిర్చి, 209 కిలోల ధనియాలు తదితర ముడి పదార్థాలు ఉపయోగిస్తున్నారు. **2026 జనవరి నుండి మే వరకు 4.40 కోట్లకు పైగా సర్వింగ్స్ .** 2026 జనవరి 1 నుండి మే 31 వరకు తిరుమలలోని వివిధ అన్నప్రసాద కేంద్రాల ద్వారా మొత్తం 4.40 కోట్ల సర్వింగ్స్ భక్తులకు అందించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో జనవరిలో కోటి, ఫిబ్రవరిలో 71.39 లక్షలు, మార్చిలో 84.85 లక్షలు, ఏప్రిల్‌లో 85 లక్షలు, అలాగే మే నెలలో 92 లక్షలకు పైగా భక్తులకు అన్నప్రసాదం, అల్పాహారం, పానీయాలు అందించారు. **ఆధునికీకరణతో విస్తరిస్తున్న సేవలు.** అన్నప్రసాదం నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు టీటీడీ పలు ఆధునిక చర్యలు చేపట్టింది. చట్నీలు, కూరల తయారీలో తాజా కొబ్బరి కాయల వినియోగాన్ని ప్రవేశపెట్టింది. 2024లో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్‌ను ప్రారంభించి అదనంగా 28 ప్రాంతాలకు ఆహార పంపిణీ సేవలను విస్తరించింది. **రూ. 2,500 కోట్లకు పైగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు .** భక్తుల విరాళాలతో నిర్వహించబడుతున్న శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ వద్ద ప్రస్తుతం రూ. 2,500 కోట్లకు పైగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయి. ఈ నిధుల ఆదాయంతో లక్షలాది మంది భక్తులకు నిత్యం ఉచితంగా నాణ్యమైన భోజనం అందిస్తూ టీటీడీ "అన్నదానం మహాదానం" అనే భారతీయ సనాతన సంప్రదాయాన్ని సమర్థవంతంగా కొనసాగిస్తోంది. శ్రీవారి సన్నిధిలో ఆకలితో వచ్చే ప్రతి భక్తునికి తృప్తికరమైన భోజనం అందించడం ద్వారా టీటీడీ అన్నప్రసాదసేవలుప్రపంచవ్యాప్తంగాఆదర్శంగా నిలుస్తున్నాయి

# యోగాతో ఇంటిల్లిపాదికీ యోగానందం

## జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనా

## యోగాంధ్ర -2026 పక్షోత్సవాల్లో భాగంగా.. కడప వైఎస్ రాజారెడ్డి స్టేడియంలో యోగాసనాలు

## ఫ్యామిలీ యోగా"లో 4 వేల మందికి పైగా పాల్గొన్న కుటుంబ సభ్యులు





**కడప, టౌన్ మన జనప్రగతి జూన్ 10:-** మన దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే.. ఇంటిల్లిపాదికీ యోగానందం, ఆరోగ్య భాగ్యం సొంతం అవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీ మీనా పేర్కొన్నారు. యోగాంధ్ర పక్షోత్సవాల్లో భాగంగా... బుధవారం ఉదయం కడప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో కడప నగరపాలక సంస్థ, జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫ్యామిలీ యోగా" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సుమారు 1000 కుటుంబాలకు చెందిన 4 వేల మందికి పైగా హాజరైన వారికి.. మాస్టర్ ట్రైనర్లు యోగాసనాలపై అవగాహన, శిక్షణ ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జేసీ డా. నిధి మీనా, సబ్ కలెక్టర్, కడప నగర కమీషనర్. హెచ్.ఎస్. భావన హాజరై యోగాసనాలు వేసి జిల్లా ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా జేసీ డా. నిధీ మీనా మాట్లాడుతూ.. జూన్ 21న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన "ఫ్యామిలీ యోగా" కార్యక్రమానికి ఒక్కో కుటుంబానికి చెందిన పిల్లలు, తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ మొదలైన మూడు కెటగిరీలకు చెందిన సుమారు 4 వేల మందికి పైగా హాజరై యోగాసనాలు వేయడం.. గర్వించదగ్గ విషయం అన్నారు. అలాగే.. 16వ తేదీన గండికోట పర్యాటక క్షేత్రంలో నిర్వహించే "టూరిజం, హెరిటేజ్ యోగా" థీమ్ తో నిర్వహించే కార్యక్రమంలో జిల్లా ప్రజలు విశేషంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. యోగా సాధనతో మానసిక సమస్యలు, శారీరక రుగ్మతల నుండి విముక్తితో పాటు మంచి జీవనశైలి కుడా అలవడుతుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. సబ్ కలెక్టర్, కడప నగర కమీషనర్ హెచ్.ఎస్. భావన మాట్లాడుతూ... కడప నగరంలో "ఫ్యామిలీ యోగా" కాన్సెప్ట్ తో నిర్వహించిన కార్యక్రమం నగర ప్రజల్లో నూతనోత్సాహం నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లిదండ్రులు, అవ్వతాతలు మొదలైన మూడు కేటగిరీలకు చెందిన కుటుంబ సభ్యులు కలిసి పాల్గొనడం ఆనందదాయకమైన విషయం అన్నారు. ఈ రోజు "ఫ్యామిలీ యోగా" కాన్సెప్ట్ తో జిల్లాలోని అన్ని కుటుంబాలకు యోగాపై అవగాహన, యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. జిల్లా ఆయుష్ శాఖ తరుపున మాస్టర్ ట్రైనర్లు యోగాసనాలపై శిక్షణ ఇవ్వడం అభినందనీయం అన్నారు. కడప ఆర్‌డిఓ మురళి, ఎస్డీసి హరిప్రసాద్, జిల్లా పర్యాటక అధికారి సురేష్ కుమార్, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజలక్ష్మి, జిల్లా ఆయుష్ నోడల్ అధికారి రవికుమార్, డిఎమ్ హెచ్ఓ డా. నాగరాజు తదితర జిల్లా అధికారులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, పలువురు ఉద్యోగులు, ఎన్జీవో ప్రతినిధులు, మెప్మా మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**బద్వేలు, మన జనప్రగతి, జూన్ 10:-** బద్వేలు పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న డిసిసి బ్యాంక్ ఛైర్మన్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కార్యాలయంలో, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నట వారసుడు, బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్, హిందూపురం హ్యాట్రిక్ శాసనసభ్యులు, నటసింహ, పద్మశ్రీ శ్రీ నందమూరి బాలకృష్ణ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా డిసిసి బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కేక్ కట్ చేసి, నందమూరి అభిమానులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు పంపిణీ చేస్తూ బాలకృష్ణ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కడప డిసిసి బ్యాంక్ ఛైర్మన్ మాట్లాడుతూ, బాలకృష్ణ కేవలం నటుడిగానే కాకుండా సేవా దృక్పథంతో బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తూ సమాజానికి సేవ చేస్తున్న మహనీయులని కొనియాడారు. ఐదు దశాబ్దాలకు పైగా విశిష్టమైన నటనతో తెలుగు సినీ రంగాన్ని అలరించిన ఆయన, భవిష్యత్తులో మరెన్నో విజయవంతమైన చిత్రాలు చేయాలని ఆకాంక్షించారు. అలాగే నిర్మాణంలో ఉన్న ఎన్.బి.కె -111 చిత్రం ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ బద్వేలు నియోజకవర్గం ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని బాలకృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా టొమాటో ప్రాసెసింగ్ నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం







**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 10:-** స్థానిక పులివెందుల ఆహార సాంకేతిక కళాశాలలో ఐ.సి.ఏ.ఆర్ షెడ్యూల్డ్ కుల ఉప ప్రణాళిక ప్రాజెక్ట్ లో భాగంగా టొమాటో ప్రాసెసింగ్, విలువ జోడింపుపై నైపుణ్య అభివృద్ధి అనే అంశంపై మూడవ శిక్షణా కార్యక్రమం బుధవారం అత్యంత ఘనంగా జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కామ సముద్రం, పెద్దకుడాల మరియు పులివెందుల మండల పరిసర ప్రాంతాల నుండి ఎస్సీ కులాలకు చెందిన ఔత్సాహిక మహిళలు, యువత మరియు రైతులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్, వేముల మండల డి.ఆర్.డి.ఏ అధికారి ఆంజనేయులు మరియు స్నేహిత అమృత హస్తం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డాక్టర్ ఎమ్. మాధవకార్యక్రమ అధ్యక్షుడు, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ మార్కెట్‌లో టొమాటో ధరలు పతనమై గిట్టుబాటు కానప్పుడు రైతులు నష్టపోకుండా, టొమాటోలను ప్రాసెస్ చేసి విలువ ఆధారిత ఉత్పత్తులైన సాస్, కెచప్ వంటివి తయారు చేసి విక్రయించడం ద్వారా మంచి ఆదాయ వనరుగా మార్చుకోవచ్చని సూచించారు. కళాశాల ప్రాజెక్టు ఇంచార్జ్ ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ గ్రామీణ యువత, రైతులు, మహిళలు ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఎంచుకుని భవిష్యత్తులో విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అతిథులు రమేష్, ఆంజనేయులు మాట్లాడుతూ అభ్యర్థులంతా టొమాటో ప్రాసెసింగ్‌లోని మెళుకువలను జాగ్రత్తగా నేర్చుకుని స్వయం ఉపాధి పొందాలని పిలుపునిచ్చారు. శిక్షణలో భాగంగా కళాశాల నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో అక్కడి ఆధునిక యంత్రాలను ఉపయోగించి అభ్యర్థుల చేతే నేరుగా టొమాటో గుజ్జు (పల్ప్), టొమాటో సాస్ వంటి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయించారు. కళాశాలలోని సౌరశక్తితో పనిచేసే కోల్డ్ స్టోరేజ్ రూమ్‌లో టొమాటోలు, ఇతర పండ్లను ఎక్కువ కాలం నిల్వ ఉంచే విధానాన్ని అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా అభ్యర్థులకు వివరించారు. ఈ సాంకేతికత పండ్ల తోటల రైతులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. టొమాటో ఉత్పత్తుల మార్కెటింగ్, ప్యాకేజింగ్ పద్ధతులపై అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల నిపుణులు రూపొందించిన ట్రైనింగ్ మాన్యువల్ బుక్‌లెట్ ను ఎస్సీ అభ్యర్థులకు అందజేశారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ చేతుల మీదుగా శిక్షణా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, ఎన్.వి. సుబ్బారెడ్డి, పీడీ డాక్టర్ రాజశేఖర్, కళాశాల సిబ్బందితో పాటు కామసముద్రం, పెద్దకుడాల, పులివెందుల పరిసర ప్రాంతాల రైతులు, మహిళలు మరియు యువత పాల్గొన్నారు.

# ఆహార సాంకేతిక కళాశాలలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 10:-** స్థానిక పులివెందుల ఆహార సాంకేతిక కళాశాలలో బుధవారం ఖేత్ బచావో అభియాన్ (భూ ఆరోగ్య పరిరక్షణ ప్రచార కార్యక్రమం) ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్ విచ్చేశారు. గౌరవ అతిథులుగా వేముల మండల డిఆర్డిఏ అధికారి డి. ఆంజనేయులు, స్నేహిత అమృత హస్తం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ఖేత్ బచావో అభియాన్ ప్రధాన ఉద్దేశం భూసార పరిరక్షణ, రసాయన ఎరువుల నియంత్రణ మరియు సుస్థిర వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడమేనని అన్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూనే, పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా రైతులు పంట దిగుబడులను పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథి, వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు. నేల సారాన్ని కాపాడేందుకు రైతులు అనుసరించాల్సిన వివిధ పద్ధతులను ఆయన వివరించారు. ముఖ్యంగా భూసార పరీక్షల ఆధారంగానే ఎరువుల వినియోగం చేపట్టాలని దీనివల్ల పెట్టుబడి వ్యయం తగ్గి ఆశించిన దిగుబడులు వస్తాయని రైతులకు సూచించారు. హాజరైన ప్రముఖులు ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఇంజినీర్ నజ్మా, డాక్టర్ జయమ్మ, డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి. సుబ్బారెడ్డి, పీడి డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు. వారితో పాటు కామసముద్రం, పెద్దకుడాల, వేముల గ్రామాల నుండి వచ్చిన పెద్ద సంఖ్యలో రైతులు, కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నందమూరి బాలకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు

**పత్తికొండ మన జనప్రగతి జూన్ 10:-** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ. ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు కల మాడి సురేష్ కుమార్. అధ్యక్షతన బి రంగస్వామి .సింగం శ్రీనివాసులు మీరా హుస్సేన్ ఆధ్వర్యం. పత్తికొండ , జూన్ 10, .పత్తికొండ నియోజకవర్గ మండలంలో నందమూరి బాలకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు కల మాడి సురేష్ కుమార్ ,అధ్యక్షతన బి రంగస్వామి, సింగం శ్రీనివాసులు, మీరా హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు నందమూరి బాలకృష్ణ అభిమానులు ఉస్మాన్ భాష, వడ్డేమాదన్న ,కరణం రంగన్న, కురువ రామారావు ,భాస్కరు, హాస్పటల్ డాక్టర్లు సిబ్బంది దేవయ్య , బూసి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174